నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
శుక్రవారం | జనవరి 10, 2025 | www.navatelangana.com

కొల్లూరు ప్రీమియర్ లీగ్ ప్రారంభం



నవతెలంగాణ- నవాబ్ పేట..

మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో ఐదో కొల్లూరు ప్రీమియర్ లీగ్ ను ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక ప్రశాంతతను పెంపొందిస్తాయి అని నిరంతరం క్రీడలు ఆడటంతో ఎన్నో రకాల రోగాలు రాకుండా ఉంటాయని చెప్పారు.క్రీడలతో స్నేహభావం ఏర్పడుతుంది అని గ్రామ స్థాయిలో ఐక్యతతో కలిసి మెలిసి ఉండాలని సూచించారు క్రికెట్ ఆడి క్రీడాకారులను, అభిమానులను ఉత్సాహపరిచారు.ఆటలలో గెలుపు ఓటములు సమానంగా తీసు కోవాలని ప్రతి ఓటమి గెలుపుకు నాంది అని అన్నారు.కొల్లూర్ గ్రామ పెద్దలు ఆర్గనైజర్లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కేపీఎల్ ఆర్గనైజర్స్ వాసు యాదవ్ లక్ష్మినర్సింహరాజు నర్సింహ చారి కృష్ణ గౌడ్ కృష్ణయ్య గ్రామ పెద్దలు కొల్లూరు ప్రీమియర్ లీగ్ టీం లు ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ముదిరాజ్ వైస్ చైర్మన్ తులసి రాం నాయక్ కోట్ల రాజేష్ శ్రీహరి నవాజ్ రెడ్డి రమేష్ గౌడ్ రవిందర్ రెడ్డి రాజశేఖర్ కొల్లి నర్సింహులు బంక వెంకటయ్య మల్లేష్ యాదవ్ అంబదాస్ నాయక్ మైనోద్దీన్ ప్రేమ్ చంద్ జాను నాయక్ సంతోష్ కుమార్ యువత అధ్యక్షుడు నీలకంఠం గోపాల్ యాదవ్ అమరేష్ నీల్య నాయక్ రవిందర్ గౌడ్ చిర్ప, సత్యం, శ్రీనివాస్‌యాదవ్ ,ఉమర్ ప్రేమ్ కుమార్ ,గోపాల్ యాదవ్ ,నర్సింహులు, వెంకట్రాజు ,బక్క బాలయ్య, సురేష్ మాదవులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీజీ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నవాబ్‌పేట

నవాబ్ పేట్ మండల ఎంఈఓ కార్యాలయం వద్ద పీఆర్టీయు తెలంగాణ 2025 కాలెండర్ ను ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్యాంసుందర్ రెడ్డి రామకృష్ణల ఆధ్వర్యంలో ఎంఈఓ నాగ్యనాయక్ కాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు భూపతి సింగ్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, నర్సింలు,మహేష్,కోశాధికారి భీంరెడ్డి మహిళా కార్యదర్శులు సరోజ,జ్యోతి, నసీంబాను వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనరల్ స్థానాలను సైతం బీసీలు కైవసం చేసుకోవాలి

- బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్



నవతెలంగాణ- జడ్చర్ల

జనరల్ స్థానాలను సైతం బీసీలు కైవసం చేసుకోవాలి బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, బీసీ జాగృతి సేన జడ్చర్లమండల కమిటీ ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీసీ జాగృతి సేన ముఖ్య నాయకుల సమావేశంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాకుండా రాష్ట్రంలోని బీసీ జనాభా లెక్కలను బహిరంగంగా ప్రకటించి, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.రిజర్వేషన్ల కేటాయింపుల్లో కోత విధిస్తే, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి బీసీ లు సిద్ధంగా ఉన్నారని, వచ్చే స్థానిక సంస్థలఎన్నికలలో జనరల్ స్థానాలను సైతం, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల సహకారంతో బీసిలు కైవసం కైవసం చేసుకోవాలని బిసి శ్రేణులకు పిలుపునిచ్చారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన చేతి వృత్తుదారులందరికీ ఒక్కొక్కరికి పది లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించి ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోబీసీ జాగృతి సేన మండలప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగంపేట్ శేఖర్ ,జిల్లా నాయకులు కు ర్వగడ్డపల్లి గోపాల్, పట్టణ అధ్యక్షులు శివరాములు, మండల కార్యదర్శి, సురభి విజయ్ కుమార్, మండల ప్రచార కార్యదర్శి గోండ్ల రాములు,కట్ట మురళి,మండల కార్యదర్శి చెన్నయ్య, సహాయ కార్యదర్శి నాగేష్, గోరంట్ల నరేందర్, గొల్ల సుధాకర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షులుగా నరేష్ నాయక్

నవతెలంగాణ- మిడ్జిల్



బీజేపీ పార్టీ మండల అధ్యక్షులుగా నరేష్ నాయకున్ని జిల్లా పార్టీ నాయకులు నియమించినట్లు జిల్లా కార్యదర్శి రాజేశ్వర్ తెలిపారు. మండల అధ్యక్షులు నరేష్ నాయక్ మాట్లాడుతూ, గ్రామస్థాయి నుండి మండల స్థాయికి ఎదిగినందుకు ఎంతో సంతోషంగా ఉంది తెలిపారు. నన్ను అధ్యక్షుడిగా ఎన్నికకు సహకరించిన మండల కమిటీ నాయకులకు జిల్లా కమిటీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే విధంగా కృషి చేస్తారని తెలిపారు. బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా సాదు వెంకటేశ్వర్ రెడ్డి నియమించడంతో మండలానికి రెండు పదులు రావడం చాలా సంతోషంగా ఉందని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి అన్నారు.

బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ - తిమ్మాజిపేట



అప్పాజీపల్లి గ్రామ శివారులో నరసన్న గుట్టపై నిర్వహించే బ్రహ్మోత్సవాల కు రావాలని దేవాలయ కమిటీ సభ్యులు గురు వారం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్లా రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుల్లా దామోదర్ రెడ్డికి హైదరాబాదులోని వారి స్వగృహంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. గ్రామ శివారులో వున్నా నరసన్న గుట్టపై స్వయంభూవుగా వెలసిన లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 12 నుంచి మూడు రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి రావాలని ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు పత్రికను ఆలయ కమిటీ సభ్యులు అందజెశారు. అనంతరం వారికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

నేడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి : సీఐటీయూ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్



తెలంగాణ హెల్త్ కమ్యూనిటీ ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడికి ఆశా వర్కర్లు వేలాదిగా పాల్గొనాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.గత 19 సంవత్సరాలుగా వివిధ రోగాలకు వైద్యం, రకరకాల సర్వేలు చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు పారితోషికాల పేరుతో వారి శ్రమను దోచుకుం టున్నరని ఆరోపించారు. అదేవిధంగా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా, పోరాడు తున్న ఆశావర్కర్లకూ సీఐటీయూ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. శుక్రవారం నిర్వహించే ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీసులు మహబూబ్‌నగర్,జడ్చర్ల, దేవరకద్రలల్లో నిర్వహించే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు

సాగని వంతెన పనులు

- మూడు సంవత్సరాల గడిచిన పూర్తికాని వంతెన.
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ..?
- ఇబ్బందుల్లో వాహనదారులు





ప్రభుత్వం అన్ని గ్రామాలకు బీటీ రోడ్లు వేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ పనులు ప్రారంభించి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన నిలిచిపోయిన పనులు.గుంతలు పడి బీటీ రోడ్డు పగిలిపోయినప్పటికీ పనులు చేయడంలేదన్నారు. ఇప్పటికైనా వంతెనా కట్టించాలని ప్రయాణికులు తెలిపారు.



నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ మండల జాతీయ రహదారి నుండి నవాబ్‌పేట మండలం వరకు ఈరన్న పల్లి తండా వరకు 11 కోట్ల 50 లక్షల రూపాయలు విలువ చేసే ఈ రోడ్డు పనులను అప్పటి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పనులను ప్రారంభించారు.అక్కడక్కడ గుంతలు పడి బీటీ రోడ్డు పగిలిపోయినప్పటికీ కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడంతో వాహనదారులు ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు ప్రధానమంత్రి సడక్ రోజుగారి యోజన కింద సింగిల్ రోడ్డు ఉండేది. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత లక్ష్మారెడ్డి డబల్ రోడ్డు పనులను ప్రారంభించారు. జడ్చర్లకు చెందిన అమ్మ కాంట్రాక్టర్ స్వామి గౌడ్ నిర్లక్ష్యం వలన రోడ్డు పనులు నిలిచిపోయాయి. అవసరమున్న చోట కల్వర్టులు నిర్మించకుండానే రోడ్డు వేయటంతో వర్షా కాలంలో అనేక ఇబ్బందులు పడ్డారు కట్టకుండానే రోడ్డు వేశారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే పనులకుజాప్యం

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే పనులకుజాప్యం కలుగుతుందని మహబూబ్‌నగర్ డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే పనులు జాప్యం జరిగాయని ప్రజా ప్రతినిధులకు అధికారులకు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు.

డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్ రెడ్డి,
మహబూబ్‌నగర్

మహిళ సమస్యలకు అండగా షీ టీమ్ : డీఎస్పీ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహిళలు అమ్మాయిలు ఏ సమయంలోనైనా సమస్యలు ఉన్నారు అనుకుంటే వెంటనే షీ టీము సంప్రదిస్తే అన్నివేళ అండగా ఉంటుందని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు షీ టీమ్ , భరోసా టీమ్ సభ్యులతో పంచవటి హైస్కూల్, లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భగా డీఎస్పీ మాట్లాడుతూ షీ టీమ్ అంటే ఏమిటి , అది ఎలా పని చేస్తుందన్నారు. అది వారికి ఎలా ఉంచుకోవాలో విద్యా ర్థులకు వివరించారు, ఈవ్ టీజింగ్ సోషల్ మీడియా ద్వారా వేధింపులు, మహిళల అక్రమ రవాణా, బాలల దుర్వినియోగం, బాల్య వివాహాలు, బాల కార్మికులు, చైల్డ్ లైన్ గురైన వారు వెంటనే సంప్రదించాలని తెలిపారు .1098, బోండెడ్ లేబర్ పోస్కో చట్టం పని వేధింపులు, మంచి టచ్ , చెడు టచ్, యాంటీ-ర్యాగింగ్, సెల్ఫ్ డిఫెన్స్, సైబర్ క్రైమ్ షీటీమ్ ఎల్లప్పుడూ సమస్యల్లో సహాయం చేస్తుంది, ఎక్కడైనా సమస్యలు ఉంటే అత్యవసరంగా సంప్రదించి సహాయం పొందాలని తెలిపారు. భరోసా సెంటర్ అనేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రత్యేక సేవా కేంద్రం, ఇది మహిళలు, పిల్లలు, మరియు కుటుంబ హింస బాధితుల కోసం మద్దతు, న్యాయం పొందడానికి ఉపయోగ పడుతుందన్నారు. భరోసా సెంటర్ వివిధ విభాగాలతో పనిచేస్తూ, బాధితులకు ఒకే చోట అన్ని సేవలను అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. బాధితుల సమస్యలకు న్యాయ పరమైన పరిష్కారం కోసం లీగల్ కౌన్సిలింగ్ సహాయం తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్ , భరోసా ఇన్చార్జి డబ్ల్యూ ఎస్ ఐ సుజాత, షీ టీం సభ్యులు వనజ రెడ్డి రఘు ,స్కూల్ హెడ్మాస్టర్ పాల్గొన్నారు.

మేధావుల సంఘీభావ సభను జయప్రదం చేయండి

- ఎంఈఎఫ్ రాష్ట్ర అడిషనల్ కార్యదర్శి గాలి యాదయ్య



నవతెలంగాణ- మిడ్జిల్

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై జనవరి 11వ తేదీన హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహిస్తున్న మేధావుల సంఘీభావ సభను జయప్రదం చేయడానికి మేధావులు, మాదిగ ఉద్యోగస్తులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగ సంఘం రాష్ట్ర. అడిషనల్ ప్రధాన కార్యదర్శి గాలి యాదయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మేధావుల సంఘీభావ కరపత్రాన్ని స్థానిక ఉద్యోగస్తులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 30 సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ శాంతియుతంగా వివిధ రూపాలలో పోరాటాలు కొనసాగించడంతో మాదిగ మాదిగ ఉపకులాల వర్గీకరణ సామాజిక న్యాయమని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ఆయన తెలిపారు. కొంతమంది వర్గీకరణ అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభ నిష్పత్తి ప్రకారంగా ఎస్సీ వర్గీకరణ ద్వారానే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని చెప్పడానికి మేధావులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేయాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని చెప్పిన మాటకు కట్టుబడి ఉండాలని ముఖ్యమంత్రిని కోరారు. మేధావుల సభను విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులు ,ప్రొఫెసర్లు, డాక్టర్లు, న్యాయవాదులు, ఇంజనీర్లు, జర్న లిస్టులు ,అధికారులు, పరిశోధకులు, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ గడ్డల విజయ్ కుమార్, మాదిగ ఉద్యోగస్తులు, జానకమ్మ, దేవయ్య, సంపత్ కుమార్, ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులు, దానియేలు బుచ్చయ్య, రాధాకృష్ణ, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణను దేశంలో నెంబర్‌వన్‌గా ఉంచాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ- జడ్చర్ల





జాతీయస్థాయిలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ గా ఉంచాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. . .జడ్చర్ల మండలంలో పోలేపల్లి సెజ్ లోనీ ఎస్వి కె మ్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి రాజ్య స్థరీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శిని ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా జడ్చర్ల శాసనసభ్యులు లిజనంపల్లి అనిరుధ్ రెడ్డి హాజరయ్యారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత మూడు రోజులుగా జరిగిన బాల్ వైజ్ఞానిక ప్రదర్శని వేడుకలను అద్భుతంగా నిర్వహించిన జిల్లా అధికార యంత్రంగానికి, ఎస్‌వికెఎంకో పాఠశాల యజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.మొదటిరోజు గౌరవ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారితో కలిసి విద్యార్థులు చేసిన ప్రదర్శన లను చూడటం జరిగిందన్నారు.వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు విచ్చేసి అద్భుతంగా ప్రదర్శనలను తీసుకొచ్చారని ప్రశంసించారు. విద్యార్థులు ఇంతటి గొప్ప ప్రతిభను కనబరుస్తున్నారంటే దానికి మూల కారణం ఉపాధ్యాయులు అని కొనియాడారు.ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాభ్యాసంతో పాటు సైన్స్ ప్రదర్శనల పట్ల అవగాహన కల్పిస్తూ వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయాలని సూచించారు.జడ్చర్ల నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున బాల్ వైజ్ఞానిక ప్రదర్శని వేడుకలను నిర్వహించేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి బాల్ వైజ్ఞానిక ప్రదర్శని లో ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు జాతీయస్థాయిలో కూడ మంచి ప్రతిభను కనబరిచి తెలంగాణ రాష్ట్రం దేశంలో నెంబర్ వన్ గా ఉండేలా మీ ప్రతిభను కనబ రచాలని కోరారు.

గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి

నవ తెలంగాణ- మిడ్జిల్



రాజకీయాలకతీతంగా అన్ని గ్రామాలలో అభివృద్యే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి అన్నారు. గురు వారం మండలంలోని బైరంపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులకు స్థానిక నాయకులతో కలిసి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలాన్ని అర్హులకు అందేవిధంగా కృషి చేయాలని కోరారు. జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధిలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ముందున్నారన్నారు. ప్రభుత్వ నుంచి ఎన్ని నిధులైన తీసుకొచ్చి నియోజకవర్గం అన్ని గ్రామాలలో అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్ పంతులు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ సత్యం గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకట శివప్రసాద్, రాజారెడ్డి, మాజీ సర్పంచ్ జంగయ్య, సీతారాం నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు పసుల శివ, నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE XIV ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.P.No. 383 of 2014

Between:
B.Srinivas Kumar ...Petitioner
AND
P.Jayamma and others ...Respondents

To,
Sandaraju Thirupathaiah S/o, Chandraiah, R/o.2-48, Gowreddy pally Village, Telkapally Mandal, Mahaboobnagar-509385 ...Respondents No.3

Take notice that the above petitioner had filed the case against you for grant of compensation for the injuries sustained by him in motor accident and the case is posted to 20/01/2025 at 10-30 AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
M.RAJESH KHANNA
Advocate
Malakpet, Hyderabad.
Counsel for the Petitioner

2

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వనపర్తి

శుక్రవారం | జనవరి 10. 2025 | www.navatelangana.com

అక్రమ అరెస్టులు సహించబోం

• ప్రభుత్వానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ హెచ్చరిక

నవ తెలంగాణ-వనపర్తి



అక్రమ అరెస్టులను సహించబోమని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.జబ్బార్, జిల్లా కమిటీ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా హెచ్చరించారు. గురువారం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వనపర్తి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయానికి టౌన్ ఎస్సై హరి ప్రసాద్, ఇతర పోలీస్ కానిస్టేబుళ్లు వచ్చి సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ను అరెస్టు చేసి, టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించడాన్ని సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఎం డి జబ్బార్ తీవ్రంగా ఖండిం చారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి బట్టీ విక్రమార్క కార్యక్ర మాలకు ఎలాంటి ఆటంకాలు చేయాలనిగానీ, అడ్డుకోవాలని గానీ, నిరసన తెలిపాలని గానీ సీపీఐ(ఎం) ఎలాంటి కార్యక్రమాలను రూపొందించలేదన్నారు. అయినా ఇలాంటి అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యంలో పనికిరాదని హెచ్చరించారు. ఉపముఖ్యమంత్రి వచ్చిన సందర్భంగా ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజాసంఘమైన కనీసం దరఖాస్తులు ఇవ్వడానికి కూడా అనుమతులు ఇవ్వకపోవడం సరైనది కాదని విమర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమ అరెస్టులు చేయరాదని, ప్రజాస్వామ్యవాదులు అక్రమ అరెస్టులను ఖండించాలని కోరారు.

యోగాత్మకంగా విద్యార్థులకు బోధన చేయాలి



నవతెలంగాణ వీపనగండ్ల

పాఠశాలలో విద్యార్థులకు ప్రయోగా పూర్వకంగా విద్యార్థులకు సైన్స్‌ను బోధించాలని అప్పుడే విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుందని ఎంఈఓ నరసింహ అన్నారు. మండల కేంద్రంలోని కాంప్లెక్స్ సమావేశంలో జీవశాస్త్రంపై కల్పించారు ఉపాధ్యాయులందరూ ఎఫ్ 1 ఎఫ్ 2 ఎఫ్ 3 ifmis లో, అలాగే baseline. midline మార్కులను తెలంగాణ ఎడ్యుకేషన్ యాప్ లో ఆన్‌లైన్‌లోనే చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు వివిధ కార్యక్రమాలు ప్రయోగాలు, మోడల్ లెసన్స్ అయ్యా అవగాహన కల్పించారు జూనియర్ లెక్చరర్‌గా ఎంపికైన జడీహెచ్ఎస్ మాందాపూర్ పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మల్లయ్య ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ టీబీఎస్ఎఫ్ కార్యదర్శి బి మల్లేష్ కుమార్ వివిధ పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు సీఆర్పీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని అంత్యక్రియలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం



నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి గ్రామానికి చెందిన గంధం కురుమన్న అనారోగ్యం మరణించారు. విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా మానవతా దృక్పధం తో స్పందించిన ఎమ్మెల్యే మృతుడి అంత్యక్రియలకు రూ.5వేల - నాయకులకు ఇచ్చారు.వారు మృతుడి ఇంటికి వెళ్లి ఆర్థిక చేయూతను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంధం రాముడు చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అంద చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధు నాయుడు, భాస్కర్ నాయుడు, గంధం నాగరాజు, భరత్ కుమార్ గ్రామ పెద్దలు గంధం రాములు, గంధం బాల వెంకటన్న, గంధం భీముడు, బాలచంద్రశేఖర్, బాలరాజు, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను నట్టేట ముంచారు: బీఆర్ఎస్

నవతెలంగాణ- వీపనగండ్ల

రైతు భరోసా పేరిట 15000 రూపాయలు ఇస్తామని ఏపీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పి రైతు లను నట్టేట ముంచిందని బీఆర్ఎస్ మండల నాయకులు ఎండి సర్దార్ అన్నారు ఎన్నికల మ్యానిఫెస్టోలో అమలు కాని హామీలను గుప్పించారని, రైతు భరోసాను 12వేలతో సర్ది పెట్టారన్నారు ఇప్పటికీ వానకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టిందన్నారు. ఇప్పటికి చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదు అన్నారు ఉచిత విద్యుత్ సైతం వేలాదిమంది అర్హులకు ఇంకా అందలేదని అన్నారు. మహిళలకు 2500 ఖాతాలో జమ చేయలేదని, చదువుకుంటున్న విద్యార్థి యువతీ లకు స్కూటీలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వానికి, తగిన మూల్యం చెల్లిస్తారని హెచ్చరించారు

సీసీ రోడ్ల పనులకు భూమిపూజ...

నవతెలంగాణ - మదనాపురం



గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపోగు ప్రశాంత్ అన్నారు. మదనాపురం మండలం తిర్మలాయ పల్లె గ్రామంలో గురువారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు .ప్రజలకు సౌకర్యాలు మెరుగుగా ఉండాలని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆరాటం చెందుతున్నారని వెల్లడించారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ,మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,డైరెక్టర్ శ్రీనివాసులు,నాయకులు రవీందర్ రెడ్డి, శేషన్న,రాములు,నాగన్న యాదవ్,ఆవుల రాఘవేంద్ర,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అపోహలను నమ్మవద్దు : ఎస్సై

నవతెలంగాణ -మదనాపురం



చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఈ మధ్యకాలంలో వివిధ ఫోన్ నెంబర్ల నుండి మీ పిల్లలను, మీ కుటుంబ సభ్యులను డ్రగ్స్ కేసులో , సైబర్ క్రైమ్ లలో డిజిటల్ అరెస్టు చేసినమని ఫోన్లు రావడం జరిగినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం మదనపూర్ మండల కేంద్రంలో డిజిటల్ అరెస్టు అనే వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. భారతీయ చట్టాలలో డిజిటల్ అరెస్ట్ అనేది లేదని, సైబర్ మోసగాళ్ళు ఎంచుకున్న కొత్త తరహా నేరాలు కాబట్టి ప్రజలు తమ కుటుంబ సభ్యులను డిజిటల్ అరెస్టు చేసినామని ఫోన్స్ వస్తే వాటిని నమ్మవద్దని సూచించారు. అదేవిధంగా మీ వ్యవసాయ పొలాలలో ఐడియా, జియో, బిఎస్ఎన్ఎల్ , టవర్ వేసి నెలకు డబ్బులు చెల్లిస్తామని దానికి సంబంధించి అడ్వాన్స్ కింద కొంత నగదు ఫోన్ పే లకు పంపగలరని క్యూఆర్ కోడ్లు, ఫోన్ నెంబర్లు పంపుచున్నట్లు ఇది కూడా సైబర్ మోసగాళ్ల పని అని గమనించాలని వెల్లడించారు. ఇటువంటి ఫోన్ కాల్స్ వస్తే స్పందించవద్దని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మదనాపూర్ పోలీస్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

రెగ్యూలర్ పోస్టులకి కన్వర్షన్ చేయాలని డిప్యూటీ సీఎంకు విద్యుత్ ఆర్టిజెన్స్ వినతి

నవతెలంగాణ వనపర్తి



టీజీ యుఈఈయూ సీఐటీయూ తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ వనపర్తి సర్కిల్ కమిటీ టీవీఏసి జేఏసీ జిల్లా కో చైర్మన్ ఎల్. ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని కలిసి విద్యుత్ శాఖలో పనిచేస్తున్నటువంటి ఆర్టిజన్స్ నీ రెగ్యులర్ పోస్టులకి కన్వర్షన్ చేయాలని వినతిపత్రం ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి స్పందించి త్వరలోనే విద్యుత్తు రంగంలో ఉన్న ఆర్టిజన్స్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.డి. మస్తాన్, బాలరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి ప్రతి రైతుకు రైతు భరోసా

• విద్యుత్ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి
• ఆరు నెలల్లో వనపర్తి నియోజకవర్గానికి రూ 70 కోట్ల అభివృద్ధి పనుల మంజూరు
• ప్రతి ఎకరాకు రూ 12 వేల రైతు భరోసా
• భూమిలేని నిరుపేదలకు సైతం రైతు భరోసా
• అధైర్యం వద్దు అందరికీ రుణమాఫీ చేస్తాం
• విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభం శంకుస్థాపన అనంతరం కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కా



నవతెలంగాణ వనపర్తి

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యుత్ సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ క్రమంలోనే అవసరం ఉన్న ప్రతి చోట విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటివరకు వనపర్తి నియోజకవర్గానికి స్థానిక శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అభ్యర్థన మేరకు రూ. 70 కోట్ల నిధుల తో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలోని రేవల్లి మండలం తల్పునూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11 కెవి ఉపకేంద్రంతోపాటు గోపాల్పేట మండలం ఏదుట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాలను ఆయన





ప్రారంభించారు. పలు గ్రామాలకు నూతనంగా మంజూరైన మరో 7 విద్యుత్ ఉపకేంద్రాల నిర్మా ణాలకు వర్చువల్ విధానంలో వనపర్తి ఆర్డిఓ కార్యాలయం వద్ద జిల్లా మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపనలు చేశారు. అనంతరం పట్టణంలోని కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన నియోజకవర్గ సాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మొదటగా బుధవారం పుట్టినరోజు జరుపుకున్న స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి వారు కేకును కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

సిఎస్ఆర్ నిధులతో జిల్లా అభివృద్ధికి కృషి : ఎంపీ మల్లు రవి
జిల్లా కలెక్టరేట్లో ఎమ్మెల్యేతో కలిసి అధికారులతో సమీక్ష

ప్రభుత్వ నిధులనుంచే కాకుండా, వివిధ సంస్థల నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) కింద నిధులు తెప్పించి జిల్లాను అభివృద్ధి చేసేందుకు ఎంతో శ్రమిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి అన్నారు.గురువారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన అనంతరం, ఎంపీ మల్లు రవి స్థానిక ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ వివిధ సంస్థల నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద నిధులు తెప్పించి జిల్లాను అభివృద్ధి చేసేందుకు ఎంతో శ్రమిస్తున్నట్లు చెప్పారు.అదేవిధంగా మరో సంస్థ ద్వారా సి ఎస్ ఆర్ కింద జిల్లాలో లైబ్రరీ కం రీడింగ్ రూమ్ లు ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ సౌకర్యం బాగుంటేనే పంటలు బాగా పండుతాయి అనే ఉద్దేశంతోనే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వనపర్తి జిల్లాలో రెండు సబ్ స్టేషన్లకు ప్రారంభోత్సవాలు, ఏడు నూతన సబ్ స్టేషన్ లకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని చెప్పారు.

29 -30 తేదీల్లో వనపర్తిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
-ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ కు విజ్ఞప్తి చేశారు. బుద్ధారం, గణపురం కాల్వల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. అదేవిధంగా, బుద్ధారం స్టేజి 2, గొల్లపల్లి, ఏదుల రిజర్వాయర్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి త్వరగా ప్రతిపాదనలు పంపి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 29 లేదా 30 తేదీల్లో వనపర్తి నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గం లోని వీరాయిపల్లిలో వేరుశనగ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనను విజయవంతం చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం పనితీరు పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. త్వరలోనే జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కి శంకుస్థాపన జరగనుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ జీ విజయభాస్కర్ రెడ్డి , డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

• కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్

నవతెలంగాణ -వీపనగండ్ల



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్ అన్నారు. గురువారం నవ తెలంగాణతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ బీరయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు తెలంగాణ రాష్ట్రంలో పాలన ఏర్పడి ఏడాది కావడం రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ కొండంత అండగా ఉంటుందని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో దొరల పాలన నుండి విముక్తి పొందిందన్నారు. గత ప్రభుత్వంలో ధరణి భూ సమస్యలు పరిష్కారం కాక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందన్నారు. ధరణి తొలగించి భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎన్నో రకాల కల్పించి సొంత భూములు పట్టాలు పొందని రైతులకు భూములను ఆన్లైన్ చేసుకోవడం వెసులుబాటు కల్పించిందన్నారు గ్రామాలలో ఇంటింటి సర్వే ఆదర్శంగా కొనసాగుతుందని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు . ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పంట రుణమాఫీ, పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. గ్రామాలలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చిన్నారులతో కలిసి కేకు కట్ చేసి తన పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్న వనపర్తి గౌరవ ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం స్థాపించిన వనపర్తి జిల్లాలోని అన్ని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఉన్న సమస్యలన్నీ త్వరలోనే తీరుస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులకు వారి ఇంటివద్ద ప్రభుత్వ పథకాలతో మేము ఆదుకుంటామని ఇక్కడి హాస్టల్లో మీరు చక్కటి విద్యాబుద్ధులు నేర్చుకొని భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ వివిధ రంగాలలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాఠశాలలోని బాలికలందరికి ఎగ్జామ్ కిట్లను,నోట్ బుక్కులను,పెన్నులను ఎమ్మెల్యే చేతి మీదుగా బహుకరించడం జరిగినది. కార్యక్రమంలో పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల టీచింగ్ స్టాఫ్,విద్యార్థినులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలి

-తెలంగాణ బిల్డింగ్, కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిక్సన్



నవతెలంగాణ- మదనాపురం

భవన నిర్మాణ కార్మికులతో పాటు ఇతర కార్మికులకు వెల్ఫేర్ బోర్డులోని సెస్సు నిధులను కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని తెలంగాణ బిల్డింగ్, కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం కనిమెట్ట గ్రామంలో బిల్డింగ్ వర్కర్స్ సమావేశంలో కార్మికులు సభ్యత్వం చేసినట్లు ఆయన తెలిపారు. కార్మికుని ప్రమాదానికి 6 లక్షల నుండి 10 లక్షలు ఇచ్చే విధంగా పెంచాలన్నారు.సహజ మరణానికి 5 లక్షలకు పెంచాలని వెల్లడించారు. దహన సంస్కరణల ఖర్చులు ,వివాహం, ప్రసూతి కానుకను 30 వేల నుండి లక్ష రూపాయలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని వెంటనే కార్మిక సంఘాల నాయకులతో నియమించాలని కోరారు. కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్ స్కాలర్షిప్ గృహ వసతి అడ్డాలో మౌలిక సౌకర్యాలు ఇతర పథకాలని రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. ఈ సమయంలో దుర్గా భవాని తాపీ కార్మిక సంఘం అధ్యక్షులు ఆకుల రమేష్, ఉపాధ్యక్షులు రాజు, కోశాధికారి వెంకటేష్, మాజీ అధ్యక్షులు రామచంద్రయ్య, నాయకులు మన్యంకొండ, మల్లేష్ ,మన్యంకొండ తదితరులు పాల్గొన్నారు.

స్నేహ కోళ్ల ఫారంను మూసివేయాలి

• బీసీ పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

నవతెలంగాణ పెబ్బేరు

పజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్నేహ చికెన్ ఫామ్ ను వెంటనే మూసివేయాలని బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం కంచిరావుపల్లి ప్రజల విజ్ఞప్తి మేరకు ఆ గ్రామ సమీపంలో ఉన్న స్నేహ చికెన్ ఫామ్ ను బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులతో కలిసి సందర్శించడానికి వెళ్లారు.స్నేహ కోళ్ల ఫారం సిబ్బంది బీసీ సంఘం నాయకులను లోనికి అనుమతి ఇవ్వకపోవడంతో అక్కడనే యుగంధర్ గౌడ్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ కోళ్ల ఫారం నుండి వస్తున్న దుర్వాసనను ప్రజలు భరించలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వయస్సు పైపడ్డ వారికి ఊపిరి ఆడక వనపర్తి కెళ్లి చికిత్సలు పొందినట్లు



గ్రామస్తులు చెబుతున్నారని తెలిపారు. కోళ్ల ఫారంలో ఏం జరుగుతుందో చూడడానికి వెళ్దా మంటే సిబ్బంది అనుమతి ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ పక్క చికెన్ దుర్వాసనతో ప్రజలకు రోగాలు వస్తుంటే మరోపక్క నాయకులు మద్దతు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ప్రజలకు క్యాన్సర్ వ్యాధులతో పాటు, భూములు పంటలు పండని స్థితికి చేరాయి అన్నారు. శ్వాస ఆడక కొందరు వృద్ధులు చనిపోయిన సంఘటనలు ఉన్నాయని, భూములు కొనుగోలు చేసినప్పుడు పక్క రైతులకు గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసు కుంటామని మాయమాటలు చెప్పి నేడు పట్టించుకోవడం లేదన్నారు. గ్రామస్తులు చెప్పు తున్నది ఎంతవరకు నిజమా అని తెలుసుకోవడానికి లోపలికి వెళ్దామంటే సిబ్బంది అనుమతి ఇవ్వ దన్నారు. దీన్ని బట్టి చూస్తే చికెన్ పేరుతో స్మగ్లింగ్ కు పాల్పడుతున్నట్లు ఉన్న ఆరోపణలు నిజమేనని అర్థమయితుందన్నారు. ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే మేఘారెడ్డి స్నేహ చికెన్ ఫామ్ మూసివేయుటకు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే జిల్లా ఉన్నతాధికారులు చర్యలకు వెనకాడితే ప్రజలతో కలిసి కోళ్ల ఫారం మూసివేసే వరకు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, నాయకులు వీవీ గౌడ్, అంజి సాగర్, గుర్రం రాఘవేందర్ గౌడ్, మహేందర్ నాయుడు,దేవర శివ, జితేందర్, గ్రామస్తులు ఎల్లారెడ్డి, విజయ్, గంధం సాయిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

నవ తెలంగాణ -ఆత్మకూరు



ఆత్మకూరు., ఆత్మకూరు పట్టణంలో నేడు వివిధ కార్యక్రమాలలో మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొం టారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలిపాయి. మధ్యాహ్నం ఆత్మకూరు పీజేపీ పార్కును ప్రారంభిస్తారని, అనం తరం సెంటర్ లైట్లు ప్రారంభిస్తారని, మున్సిపాలిటీలో గల పార్కును ప్రారం భిస్తారన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యా లయం నందు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్, శ్రీనివాసులు, రహమతుల్లా ,తులసిరాజు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రజలు దినదిన అభివృద్ధి కావాలి

• ఆధ్యాత్మిక గురువు. ఆదిత్య పరా శ్రీ.

నవతెలంగాణ ఆత్మకూరు



పట్టణాలు ప్రజలు దినదిన అభివృద్ధి కావాలని ఆధ్యాత్మిక గురువు. ఆదిత్య పరా శ్రీ అన్నారు. ఆత్మకూరు., ఆత్మకూరు పట్టణంలో పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణం కొరకు స్థల పరిశీల నిమిత్తం ఆధ్యాత్మిక ఆదిత్య పారా శ్రీ రావడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు ఆయనకు ఘన స్వాగతం తెలు పుతూ. శ్రీ అయ్యప్ప దేవాలయం వరకు ఊరేగింపుగా వెళ్లడం జరిగింది. అయ్యప్ప దేవాలయం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. పట్టణాలు ప్రజలు దినదిన అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. బొట్టు అనేది సంస్కృతి కాదు అని అది ఒక జీవన కళ అస్తిత్వమని ఆయన పేర్కొన్నారు. ఇతర మతస్తులను ఇతర వారిని కించపరచకూడదని ఆయన పేర్కొన్నారు. ఈ భూమి మీద అనేక జీవరాసులు ఉన్నాయని వాటిలో ఒకరిగా చూడాలని ఆయన కోరారు.బయటకు వెళితే సమాజంలో ఒకరమని భావించాలని కోరారు. కార్యక్రమంలో ఆత్మకు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్, మొగిలి శ్రీధర్ గౌడ్, గాడి లక్ష్మీనారాయణ, పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

కురుమూర్తి గిరి ప్రదక్షణను విజయవంతం చేద్దాం

• గోపాలకృష్ణ గురుస్వామి



నవతెలంగాణ - మదనాపురం

ఈ నెల 11 న పేదల తిరుపతిగా పేరొందిన కురుమూర్తి స్వామి క్షేత్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన గిరిప్రదక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని అయ్యప్ప అన్న ప్రసాద క్షేత్ర వ్యవస్థా పకులు గోపాల కృష్ణ గురుస్వామి అన్నారు.గురువారం నాడు ఆయన సమా వేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి అధ్యక్షు లు శ్రీ ధూపం నాగరాజు గురుస్వామి , ప్రధాన అర్చకులు జంగం నటరాజ్ , సత్యం సాగర్ , వేముల సుధాకర్ రెడ్డి , భీమ కిషోర్ , దాసరి సురేష్ మరియు అయ్యప్ప భక్తులు , శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రెండో మండల అధ్యక్షుడిగా రామకృష్ణారెడ్డి

నవతెలంగాణ - మదనాపురం



మదనాపురం మండల బిజెపి అధ్యక్షుడిగా అజ్జకొలు గ్రామానికి చెందిన వంగూరు రామకృష్ణ రెడ్డి నియామకం అయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆయన నియామక పత్రాన్ని అందుకొని మాట్లాడారు. మండలంలో పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే ఎన్నికల్లో విజయం దిశగా కృషి చేస్తానన్నారు.మండల పదవిని అప్పగించిన మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణకి, మహబూబ్నగర్ బీజేపీ పార్లమెంటు కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డికి, దేవరకద్ర నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి కొండా ప్రశాంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. కార్యక్రమంలో మండల నాయకులు బోయిని కురుమన్నతో పాటు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | జనవరి 10, 2025 | www.navatelangana.com

ఉప ముఖ్యమంత్రికి నాయకుల ఘన స్వాగతం

నవతెలంగాణ-కల్వకుర్తి



వనపర్తి జిల్లా పర్యటనలో భాగంగా రోడ్డు మార్గాన వెళ్లిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కల్వకుర్తి పట్టణానికి చెందిన పలువురు నాయకులు ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భట్టికి శాలువా కప్పి సన్మాన్మానించారు. అనంతరం భట్టి విక్రమార్క డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, కౌన్సిలర్ గోరేటి శ్రీనివాసులు, నాయకులు పడకంటి వెంకటేష్, సురేష్ తదితరులున్నారు.

వెల్దండ : వనపర్తి, జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేందుకు వెళ్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఉప ముఖ్యమంత్రికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు ఉన్నారు.

సామాజిక చైతన్యంలో జర్నలిస్టుల పాత్రే కీలకం

- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) తాలుకా అధ్యక్షుడు నందు యాదగిరి



నవతెలంగాణ-బిజినేపల్లి

సామాన్య జనంలో సామాజిక చైతన్యం కల్గించడంలో జర్నలిస్టుల పాత్రే కీలకమని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) తాలుకా అధ్యక్షుడు నందు యాదగిరి అన్నారు. మండల కేంద్రంలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహిం చిన నూతన మండల కమిటి ఎన్నికలో పాల్గొని మాట్లాడారు. నూతన కమిటిని ఎన్నికల పరిశీలకుడు కొండకింది మాధవరెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకో వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మండల నూతన అధ్యక్షుడిగా కరిగళ్ల సుదర్శన్, ప్రధాన కార్యదర్శిగా అల్లోజీ, గౌరవ అధ్యక్షుడిగా విజయ్, ఉపాధ్యక్షు లుగా నరసింహ, సట్ల సుదర్శన్, కార్యవర్గ సభ్యులుగా జహంగీర్, సురేందర్ లను ఎన్నుకున్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) తాలుక కమిటి సభ్యులు దర్వేష్, సాయిలు, మస్కూరి బంగారయ్య, మిద్దె బంగారయ్య తదితరులున్నారు.

జిల్లా కన్వీనర్‌గా ఆర్కపల్లి రేణుక



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన మహిళా కూలీల జిల్లా సదస్సులో వివిధ మండలాల నుంచి హాజరైన మహిళా కూలీలు జిల్లా కన్వీనర్‌గా వంగూరు మండలానికి చెందిన అర్కపల్లి రేణుకను ఎంపిక చేశారు. మహిళా కూలీల జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులుగా కోడేరు మండలానికి చెందిన చెన్నమ్మ, రాధ, జ్యోతి, నాగశేషమ్మ, వంగురు మండలానికి చెందిన రామచంద్రమ్మ, పార్వతమ్మ, పెంట్లవెల్లి మండలానికి చెందిన గోవిందమ్మ, మల్లేశ్వరమ్మ, ఉప్పునుంతల మండలానికి అరుణలను జిల్లా సదస్సు ఎంపిక చేసింది. జిల్లా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.నరసింహ మాట్లాడుతూ జిల్లాలో మహిళా కోరీలు సంపాద అసోసియేషన్ అప్పటికి విపక్షత గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమన్న పనికి సమానం వేతన ఇవ్వాలని ఉపాధి హామీ పథకంలో పని ప్రదేశంలో కూలీలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర చట్టం తీసుకురావాలని గ్రామీణ వ్యవసాయ కూలీలను కూడా కార్మికులుగా గుర్తించి వారికి కార్మికులకు వర్తించే అన్ని సౌకర్యాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మహిళ కూలీలకు ప్రసూతి చెరువులతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వ్యవసాయ రంగంలో యాంత్రికరణ కలిగినంతవల్ల ఉపాధి హామీ పథకం చట్టంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పిస్తూ రోజుకు రూ.600 డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేరళ తరహాలో వ్యవసాయ కూలీలకు పింఛన్లు ఇవ్వాలని అర్హులైన వ్యవసాయ కూలీలందరికీ ఉపాధి హామీ పథకం జాబుతో సంబంధం లేకుండా ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఎన్నికల వాగ్దానాన్ని అమలు చేయడంలో ఒకే సమయంలో రూ.12వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు ఉపాధ్యక్షుడు బాలస్వామి నాయకులు నాగరాజు మీసాల వెంకటయ్య ఉన్నారు.

అయ్యప్ప స్వాముల ఇరుముడి

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

పట్టణ కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో మాల ధరించిన స్వాముల ఇరుముడి కార్యక్రమంలో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్ష వర్ధన్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులున్నారు.

మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు పరామర్శ

నవతెలంగాణ-వెల్దండ



మండల కేంద్ర మాజీ జాతీయ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ బస్నమోని శ్రీను ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందాడు. శ్రీను కుటుంబాన్ని గురువారం వెల్దండ బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి ఓదార్చారు. అనంతరం పార్టీ తరఫున రూ.10 వేల ఆర్థికసాయం అందజేసి కుటుంబానికి ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, ఐజాక్, నాయకులు నిరంజన్, జంగిలి నిరంజన్, వెంకట్ రెడ్డి, గుద్దటి ప్రభాకర్, మండల నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, జోగయ్య చల్ల మధుసూదన్ రెడ్డి, జంగయ్య ప్రసాద్, కొప్పు నాగయ్య, తిరుపతిరెడ్డి,యువ నాయకులు జంగిలి ఆనంద్, పోలే అశోక్, ఈదులపల్లి శ్రీనివాసులు, వెంకటయ్య జోగు రవికుమార్, సైదులు, ప్రవీణ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రమ్స్ సీడర్‌తో వరి నాటే పద్ధతి

నవతెలంగాణ-బిజినేపల్లి



మండలంలోని మమ్మాయిపల్లిలో మండల వ్యవసాయ అధికారి బి.నీతి, వ్యవసాయ విస్తరణ అధికారి ఫరీద్ నేరుగా వెదజల్లే పద్ధతి, డ్రమ్స్ సీడర్‌తో వరి నాటే పద్ధతిలో వరి విత్తనాలు వేయించడం జరిగింది. నేరుగా వెదజల్లే పద్ధతిలో ఎకరానికి 8 కేజీలు విత్తనం సరిపోతుంది, డ్రం సీడర్‌తో వరి విత్తనాలు వేసుకోవడానికి పది నుంచి 12 కేజీలు సరిపోతుందని తెలిపారు. ముఖ్యంగా కూలీల కొరతని అధిగమించడానికి ఈ పద్ధతిలో వరి విత్తనాలను వేసుకోవచ్చు మమ్మాయిపల్లెలో వెదజల్లే పద్ధతిలో 200 ఎకరాల వరకు, డ్రం సీడర్‌తో 200 ఎకరాల వరకు వరి విత్తనాలను వేసుకున్నారు. ఈ పద్ధతిలో కలుపు నివారణ కోసం 20-25 రోజులకు ఒకసారి కలుపు మందు కొట్టుకుంటే సరిపోతుందని వివరించారు. ఈ పద్ధతిలో వరి వేయడం వలన ఎకరాకు రూ.8 నుంచి 10వేల ఆదా చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ముమ్మాయిపల్లి రైతులు పాల్గొన్నారు.

'రైతాంగం చిరకాల కోరికను నెరవేరుస్తున్నా'



కొల్లాపూర్ : నియోజక వర్గ ప్రజల ఇలవేల్పు కొల్లాపూర్ రైతంగం ఈదమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ బాధ్యతలు పూర్తి చేశానని విగ్రహం ప్రతిష్ఠిస్తే మీ మా చిరకాల కోరిక నెరవేర్చిన వాడను అవుతానని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు.గురువారం కొల్లాపూర్ పట్టణ సమీపంలో పునర్నిర్మాణ గుడి ప్రాంగణంలో రైతులతో కలిసి వారి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మహాబలిపురంలో తయారు చేయించిన అత్యంత శ్రేష్ఠమైన కృష్ణ శిలతో తయారుచేసిన ఈదమ్మ తల్లి విగ్రహ పున: ప్రతిష్టాపన అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆగమశాస్త్ర ప్రకారం వేద పండితులు నిర్ణయించిన ప్రకారం ఈ నెల 29న గణపతి పూజా, 30న అమ్మవారి విగ్రహాలను కొల్లాపూర్ పట్టణ పురవీధుల వెంట ఊరేగింపు, 31న విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించేందుకు ముహూర్తం ఖరారు చేసామని కొల్లాపూర్ నియోజకవర్గ అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులు, సమస్త జనులు, కొల్లాపూర్ పట్టణ మహిళలు, ఆడపడుచులు పాల్గొనాలని వారు కోరారు. కార్యక్రమంలో కొల్లాపూర్ పట్టణ రైతులు బీఆర్ఎస్ కౌన్సిలర్లు మాజీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయాలను మరింత అభివృద్ధి చేస్తాం

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఆలయాలను మరింత అభివృద్ధి చేస్తామని, ఉప్పునుంతల మండలంలోని మామిళ్ళపల్లి ఉగ్ర లక్ష్మీ నరసింహుడు అత్యధిక ధనవంతుడని అన్యాక్రాంతమైన ఆయన భూములను కాపాడుతామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం మండలంలోని మామిళ్ళపల్లి లక్ష్మీ నరసింహస్వామి పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా వేముల నరసింహారావు సభ్యులుగా స్వరూపరెడ్డి, వేణుగోపాల్ రావు, చెవ్వ కృష్ణయ్య, ప్రదీప్, ప్రసాద్, శ్రీనివాస్ గౌడ్, గణేష్ గౌడ్‌లతో కలిసి పాలక మండలి సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ లక్ష్మీనరసింహస్వామి ధనవంతుడైనప్పటికీ ఉడత భక్తిగా తమ నిధుల నుంచి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాలు ఏర్పాటు మేరకు రూ.25లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ ఆలయానికి 450 ఎకరాలపైగా ఆలయ భూములు చాలా విచ్ఛిన్నమై ఉన్నాయన్న విషయం నా దృష్టికి వచ్చిందని నూతన కమిటీ తరపున స్థానిక ఎమ్మెల్యే సహకారంతో అన్యాక్రాంతమైన ఆలయ భూములను పరిరక్షించి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయడానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ధర్మం చేసే తత్వం మరింత పెంచుకోవాలని దేశంలో భక్తి బాగానే పెరిగింది కానీ ధర్మం అనేది పెరగలేదని తోచిన విధంగా నిరుపేదలకు ధర్మం చేసినప్పుడే మేలు జరుగుతుందని అన్నారు. ఈ ఆలయానికి పూర్వ చరిత్ర ఉందని ఆలయ భూములు 49.20 ఎకరాలపైగా అన్యక్రాంతమైనందున వాటిని రక్షించే బాధ్యత చైర్మన్‌కు ఉంటుందని వాటిని పరిరక్షించే దిశగా ముందుకు పోతే పూర్తి సహకారం అందిస్తామన్నారు. గతంలో బ్రహ్మోత్సవాలు సుమారు నెల రోజులు నడిచేవని కాలక్రమేనా పది రోజులకు పరిమితమయ్యిందని ఇకపై పూర్వ వైభవం తీసుకొచ్చేలా చైర్మన్ పాలకమండలి కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే వంతుగా ఆలయ అభివృద్ధి కోసం రూ.25లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మద్దిమడుగు ఆలయ చైర్మన్ రాములు నాయక్, ఉమామహేశ్వర దేవాలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత మల్లేష్, విజయ డైరీ చైర్మన్ నరసయ్య యాదవ్, ఆలయ ఈవో నరసింహులు, ఆర్డీవో మాధవి, డీఎస్పీ పల్లె శ్రీనివాసులు, సీఐ రవీందర్, ఎస్ఐ వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ జడ్పీటీసీ అనంత ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ సరిత అనంతరెడ్డి, ఆయా శాఖ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

రైతు భరోసా రూ.15 వేలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్



నవతెలంగాణ-తెలకపల్లి

రైతు భరోసా ఎకరాకు రూ.15వేలు ఇస్తామంటూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం కాకుండా ఎకరాకు రూ.12వేలు చెల్లిస్తామనడం అన్యాయమన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన వానకాలం సీజన్‌కు భరోసా డబ్బులు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు.అసలు వానకాలానికి సంబంధించి ఇస్తారో లేదో స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో ప్రకటించిన హామీ ప్రకారం రూ.15వేలని చెప్పి నేడు రూ.12వేలు చెల్లిస్తామని ప్రకటించడం అన్యామన్నారు. వానా కాలానికి రైతు భరోసా వారి ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాసు లక్ష్మణ్, మండల కమిటీ సభ్యులు జగదీష్, విజయ్ గౌడు, హుస్సేన్, మండల నాయకులు వెంకటయ్య బాబు, శ్రీను, ఆలీబాబా తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్ : రైతు భరోసా రూ15వేలు ఇవ్వాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం కొల్లాపూర్‌లో ఎన్టీఆర్ చౌరస్తాలో నిరసన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివ వర్మ మాట్లాడుతూ రైతాంగ ఆత్మహత్యలకు కనీస మద్దతు ధర లభించకపోవడం, అప్పుల బారిన పడడమే కారణమని స్వామినాథన్ కమిషన్ గుర్తించి ప్రభుత్వాల ముందుంచిందన్నారు. రైతాంగ ఆత్మహత్యలు అరికట్టడానికి గత ప్రభుత్వం రైతు బంధును అమలు చేసిన విషయం మనకందరికీ తెలిసిందేనన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతాంగ ఓట్లు ఆకర్షించడానికి కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు భరోసాకు ఏటా ఎకరాకు రూ.15వేలు చెల్లిస్తా మని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వం తన ఆలోచన మార్చుకోకపోతే రైతాంగంలో వ్యతిరేకత పెరిగి జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్ర మంలో ఎండి.సలీం, ఎస్.అశోక్, బత్తిని రాజు, జె. సురేందర్, సంజీవ్, సాయి, వినోద్‌రెడ్డి, ఎండి.పాషా ఉన్నారు.



కొల్లాపూర్ : పట్టణ కేంద్రంలో రైతులకు సకాలంలో పంటలకు నీళ్ళు అందించాలని, వడ్ల క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వాలని, రైతు భరోసా రూ.15 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవోకి స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి మాజీ ఎమ్మె ల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బీఆర్ఎస్ తరుపున వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పనిచేసే పత్రిక 'నవతెలంగాణ'

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



నవతెలంగాణ-ఊరుకొండ

నేటి సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజల పక్షాన పనిచేసే సమగ్ర తెలుగు దినపత్రిక 'నవతెలంగాణ' అని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కల్వకుర్తి-జడ్చర్ల ప్రధాన రహదారిపై నవతెలంగాణ విలేకరి గువ్వ వరప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నవతెలంగాణ-2025 ఊరుకొండ క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమగ్ర తెలుగు దినపత్రిక నవతెలంగాణ నిర్దిష్టమైన సిద్ధాంతాలతో ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తుందని కొనియాడారు. నిజాలను నిర్భయంగా రాయడంలో నవతెలంగాణ పత్రిక ముందంజలో ఉంటుందని అవినీతి అక్రమాలను బట్టబయలు చేయడంలో నవతెలంగాణ పత్రిక ఏమాత్రం వెనకడుగు వేయదని.. ఎలాంటి ప్రలోభాలకు,బెదిరింపులకు లొంగేది కాదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. దినపత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలని.. ప్రజా సమస్యల పరిష్కారంలో నవతెలంగాణ పత్రిక కీలక భూమిక పోషించడం అభినందనీయమని అన్నారు. నిజాలను నిర్భయంగా రాసే పత్రికలకు మంచి గుర్తింపు ఉంటుందని.. జడ్చర్ల నియోజకవర్గంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను పత్రికల ద్వారా ప్రజలకు వివరించాలని కోరారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని నియోజకవర్గంలో అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతుందని స్పష్టం చేశారు. నవతెలంగాణ దినపత్రికకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ బారి నుండి విద్యార్థులు మేలుకోవాలి : డీఎస్పీ



నవతెలంగాణ-బిజినేపల్లి

మాదక ద్రవ్యాల మత్తుకు బానిసలై జీవితాలు చిత్తు చేసుకోవద్దని యాంటీ నార్కోటిక్ బ్యూరో డీఎస్పీ బుచ్చయ్య అన్నారు. గురువారం మండలంలోని పాలెంలోని ప్రభుత్వ వెంకటేశ్వర డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. తెలిసి తెయని వయస్సులో మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే జీవితం సర్వనాశనం అవుతుందని హెచ్చరించారు. డ్రగ్స్‌ను తీసుకున్న వ్యక్తి శారీరకంగా, మానసికంగా పూర్తిగా దెబ్బతిని అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడి జైలుపాలయ్యారని హెచ్చరించారు. మరికొంత మంది మత్తుకు బానిసలై కొంతకాలానికి తీవ్ర మానసిక సంఘర్షణలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల స్థాయి నుంచే యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్య సాధన దిశగా సాగాలని కోరారు. తద్వారా సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం దక్కుతుందన్నారు. చుట్టుపక్కల ఎవ్వరైనా చెడు అలవాట్లకు లోనైతే వారిని బాధ్యతగా మార్చేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ సీఐ కనకయ్య గౌడ్, ఎస్సై నరేందర్ రెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాసులు, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పద్మజ, లైబ్రేరియన్ వర్కాల శ్రీనివాసులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

చిన్న వయసులోనే సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకు

- ఆశాదీప్ రెడ్డి సేవలు అభినందనీయం
- గ్రామ అభివృద్ధికి పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం





నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి అతి చిన్న వయసు లోనే సామాజిక సేవా కార్యక్రమాలు చేపడు తూ అందరి మన్ననలు పొందుతున్నారు. అడిగిన, అడగకపోయినా ఆపదలో ఉన్న వారిని అక్కున చేర్చుకొని వారికి తోచిన సహాయం అందిస్తూ అండ గా నిలుస్తున్నారు. కాయితి ప్రభాకర్ రెడ్డి కుమారు డు అయిన ఆశాదీప్ రెడ్డి కల్వకుర్తి మండలంలోని వివిధ గ్రామాలలో ఇప్పటికే అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టి అందరి మన్ననలు పొందారు. సొంత గ్రామం అయిన తాండ్రలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10లక్షల విరాళం అందజేశారు. అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు రూ.4 లక్షల విరాళం అందజేశారు. హైస్కూల్‌లో సైన్స్ ల్యాబ్, వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు లక్ష రూపా యల విరాళం అందించారు. ప్రైమరీ స్కూల్‌కు 30 వేల విలువైన టీవీ బహుకరించారు. గ్రామంలోని బీసీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి లక్ష రూపాయలతో బోరు వేయించి సమస్యను పరిష్కరించారు. తాండ్ర గ్రామంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాల కల్పనకు ఆయన విరాళం అందజేశారు.కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే వారిని పరామర్శించి వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందించి అండగా నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ ముందు కు సాగుతున్నారు. నిరుద్యోగ యువతకు సైతం తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తున్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ సామాజిక సేవ కార్యక్రమాలు మరింత వేగవంతం చేస్తానని కాంగ్రెస్ యువజన విభాగం నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి స్పష్టం చేశారు.ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఎంతో తృప్తి ఉంటుందని ఆయన చెప్పారు.నా సొంత గ్రామం తాండ్రను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తీరుతానన్నారు. కాంగ్రెస్ చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నా వంతు ప్రయత్నం చేస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తాండ్ర ప్రభుత్వ పాఠశాలకు రూ.5కోట్లమంజూరు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

పదో వార్డులో అభివృద్ధి పనుల ప్రారంభం



కొల్లాపూర్ : కొల్లాపూర్ మున్సిపాలిటీ పదో వార్డులో టీయూఎఫ్ఐడీసీ పలు అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు గురువారం ప్రారంభించారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో రూ.40 లక్షల నిధులు మంజూరు చేయిం చారని ఆమె తెలిపారు. పదో వార్డు కౌన్సిలర్ షేక్ రహీంపాష, మున్సిపల్ ఏఈ హేమలత భూమిపూజ చేసి ప్రారంభించారు.

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్



నవతెలంగాణ-కోడేరు

గ్రామపంచాయతీ కార్మికుల నాలుగు నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కోడేరు మండల గ్రామపంచాయతీ కార్మికుల జనరల్ బాడీ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు 4 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనాలు రాకపోవడంతోకార్మికులు 4 నెలల నుంచి ఇబ్బందు లతో కాలం వెలదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి, ప్రమాద బీమా సౌకర్య రూ.10 లక్షలు, కార్మికులు మరణిస్తే దహన సంస్కారాల కోసం రూ.30 వేలు ఇచ్చి, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి, కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్లు రాజమౌళి, మహేష్, బాలకృష్ణయ్య లక్ష్మయ్య, చంద్రమ్మ, బాలమ్మ, ఎల్లమ్మ, రోజా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు రూ.18వేల ఫిక్స్డ్ వేతనం చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు



నవతెలంగాణ-తెలకపల్లి

ఆశా కార్యకర్తలకు నెలకు రూ.18 వేల ఫిక్స్ వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆశాలు తమ సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడికి వెళ్ళుటకు ముందస్తుగా మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో సీఐటీయూ నాయకులు, ఆశ కార్యకర్తలు మండల మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ఆశాల సమ్మె శిబిరాల దగ్గరకు వెళ్లి ఇప్పుడు ఇస్తున్న దానికంటే మా ప్రభుత్వం అధికారుల్లోకి వస్తే మూడింతలు రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ అమలు చేయకపోవడంతో అనేక దఫాలుగా ఆశా వర్కర్లు ఆందోళనలను నిర్వహించారని అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడి నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అలాగే జనవరి 21న అన్ని జిల్లా కేంద్రాలలో కలెక్టర్ కార్యాలయానికి పది కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. బడ్జెట్ సమావేశాల ముందు అన్ని జిల్లా కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ఇండ్ల ముందు నిర్వహించే ఆశల ముట్టడికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తల మండల నాయకురాలు భారతి, పుష్ప, చంద్రకళ, మాధవి ఉన్నారు.

దేవాలయ అభివృద్ధికి కృషి చేయండి

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



నవతెలంగాణ-ఊరుకొండ

మండల పరిధిలోని ఊరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన దేవాలయ పాలకమండలి సాయ శక్తుల కృషి చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఊర్కొండపేటలో శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయం పాలక మండలి ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు. దేవాలయ కమిటీ చైర్మన్‌గా నారెడ్డి సత్యనారాయణ రెడ్డి, 13మంది సభ్యులుగా జి.విజేందర్, పత్య దార బంగారయ్య, జి.మల్లేష్, గోపాల్ నాయక్, రమేష్, నెల్లికొండ రజిత, కె.వెంకటయ్య, తిరుమణి బొందయ్య గౌడ్, జి.వెంకటయ్య, ఆంజనేయులు, అమరచింత వెంకటమ్మ, ప్రధాన అర్చకులు, ఎక్స్ ఆఫీషియో మెంబర్ కే.మహేష్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన పాలకమండలి కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వీఐపీ శాలువాలు, దేవుని ప్రసాదం లడ్డ పేరుమీద 13లక్షల దేవుని సొమ్మును వృథా చేశారని విమర్శించారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో ఇకముందు దేవాలయంలో ఒక్క రూపాయి కూడా వీఐపీ శాలువాల కోసం కేటాయించవద్దని హెచ్చరించారు. జరగబోయే జాతర ఉత్సవాలను నూతన కమిటీ భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వినదరి, ఆలయ ఈఓ సత్య చంద్రారెడ్డి, దేవాలయ సిబ్బంది, అర్చకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊరుకొండలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదింటి ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను కానుకగా అందించి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలబడుతుందని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామకోటి, ఎంపీడీవో ప్రభాకర్, రెవెన్యూ సిబ్బంది, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోనిమరికల్ గ్రామంలో అనారోగ్యానికి గురై మెరుగైన వైద్యం చేయిం చుకోలేని నిరుపేదలకు మెరుగైన వైద్య కోసం గ్రామానికి చెందిన కాకం జయమ్మ, కాకి లచ్చగౌడ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని గ్రామస్తులు మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయించారు. ఇట్టి చెక్కులను పెద్దకొత్తపల్లి మండల మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ యువ నాయకులు దండు నరసింహ మంత్రి ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సహాయ సహకారాలతో గురువారం కాకం జయమ్మకు రూ.17,500 చెక్కును, కాకి లచ్చగౌడ్ కుటుంబానికి రూ.52,500 చెక్కును అందజేశారు. కుటుంబ సభ్యులు వీరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మరికల్ గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు కొల్లె ఈశ్వర్, కాకం శ్రీరాములు, కాకం అశోక్, బొల్లె రాములు, ఎండి.అలాదిన్, నడింపల్లి నాగేంద్ర గౌడ్, పల్లపు లింగస్వామి, పడిగే బిచ్చన్న, గద్ద నరసింహ, గద్ద వెంకటయ్య బొల్లె చిన్న నరసింహ, ఫక్రుద్దీన్, కుమ్మరి కాశన్న, పుట్ట ముత్యం, పగిడాల కిష్టయ్య, కాకం బాలయ్య, దాసరి కురుమయ్య, రాచూరు హుస్సేన్, బొల్లె నిరంజన్, దేవరపగ హుస్సేన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ఫాతిమా షేక్ జయంతి

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని బాలికల పాఠశాల ఆవరణలో ఫాతిమా షేక్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి బి.దాస్ మాట్లాడుతూ విద్యార్థినీలు ఫాతిమా షేక్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. 192ఏళ్ల క్రితం ఫాతిమా షేక్ భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించారని, ఫాతిమా షేక్, సావిత్రిబాయి పూలే ఇద్దరు కూడా భారతదేశంలో మహిళా విద్య వ్యాప్తికై కృషి చేశారని పాఠశాలలు స్థాపించారన్నారు. ఆనాటి కాలంలోనే ఫాతిమా షేక్ మధ్యాహ్న భోజన పథకాన్ని బాలికలకు ఏర్పాటు చేశారన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే తండ్రి గోవిందరావు పూలే, మహాత్మ జ్యోతిరావు పూలేను, సావిత్రిబాయి పూలేను ఇంటి నుంచి గెంటేస్తే ఫాతిమా షేక్ వాళ్ళిద్దరికీ తమ ఇంటిలో ఆశ్రయం కల్పించారని అన్నారు. బాలికల విద్య కోసం ఎంతో పరితపించారన్నారు. భారతదేశంలో మొదటి ముస్లిం మహిళా ఉపాధ్యా యునిరాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు జ్యోతి, వైష్ణవి, రాధిక, గీత తదితరులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షునిగా రాజేందర్ గౌడ్



ఊరుకొండ : ఊరుకొండ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా కే.రాజేందర్ గౌడ్‌ని నియమించినట్లు రాజేందర్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షునిగా నియమితులైన రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి నాకు బిజెపి పార్టీ ఊరుకొండ మండల పార్టీ అధ్యక్ష బాధ్యతను అప్పగించిన పార్టీ పెద్దలకు, భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో తనకు అప్పగించిన మండల అధ్యక్ష పదవి బాధ్యతను సక్రమంగా క్రమశిక్షణతో బాధ్యతతో మండల సీనియర్ నాయకులను, కార్యకర్తలను అందరినీ కలుపుకొని పార్టీ బలోపేతం చేయడానికి సాయశక్తుల కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలంలోని అప్పిరెడ్డి పల్లి శివారులో గల సర్వే నంబర్ 17 లోని ప్రభుత్వ భూమిని గురువారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ఆ సర్వే నెంబర్ లో మొత్తం ఎంత భూమి ఉందని ఆర్డీఓ రాంచందర్ నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. గుట్ట ప్రాంతమైన 17 సర్వే నంబర్ లో మొత్తం 57.28 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందని ఆర్డీవో తెలపగా, వాటిలో సోలార్ పవర్ ప్లాంట్ కు అనువైన దక్షిణ భాగన 10 ఎకరాల భూమిని గుర్తించి నివేదిక తయారుచేయాలని కలెక్టర్ ఆర్డీవోను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసేందుకు అన్ని జిల్లాలలో అనువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని ఈ నెల 8 న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లను ఆదేశించిన విషయం విధితమే. అందులో భాగంగానే గురువారం జిల్లా కలెక్టర్ మండలంలోని అప్పిరెడ్డి పల్లి గ్రామ శివారులో గల 17 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. జిల్లా మొత్తంగా అన్ని మండలాల్లో దాదాపు 196 ఎకరాల ప్రభుత్వ స్థలాలలో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వా నిబంధనల మేరకు కలెక్టర్ అప్పిరెడ్డి పల్లి శివారులోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ రామచందర్ నాయక్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు మండలంలోని బైరంకొండ, అమ్మిరెడ్డిపల్లి లో గల ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీటీ రామకృష్ణ, సర్వేయర్, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

- ఎస్ఐలు గాయత్రి, కృష్ణంరాజు





నవతెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గాయత్రి మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలని చాలావరకు నివారించవచ్చని సూచించారు. వాహనదారులు రాష్ డ్రైవింగ్ చేయరాదని , మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ సీట్ బెల్ట్ ఉపయోగించాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడప రాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడిపితే చాలావరకు రోడ్డు ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, హెచ్ సీ నారాయణ, పీసీలు హన్మంతు, సంతోష్, శ్రీనివాసులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్

విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దు అని ఎస్ఐ కృష్ణంరాజు అన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, మహిళల రక్షణ చట్టాలు, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు, ర్యాగింగ్/ ఈవ్ టీజింగ్/ పోక్సో/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాలు, అపరిచిత వ్యక్తు ఫోన్ కాల్స్, అధికంగా సెల్ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో మహిళల, ఆడపిల్లల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దని సూచించారు. చదువుపై దృష్టి సారించాలని , డ్రగ్స్ , తదితర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే మంచిదని పేర్కొన్నారు . సెల్ ఫోన్‌తో ఎంత మంచి ఉందో అంత చెడు ఉందని, దానికి అలవాటు పడి బానిసలు కావద్దు అని విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అలాంటి వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని సూచించారు. అలాగే ఇండ్లలో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తల్లిదండ్రులకు విద్యార్థులు సూచించాలని, ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ ఛైర్మన్ రాజీనామా చేయాలి

- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్

నవతెలంగాణ - మరికల్



తిరుమల తిరుపతి దేవస్థాన ఛైర్మన్ వెంటనే రాజీనామా చేయాలని బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం మరికల్ మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ దైవ దర్శనానికి వెళ్లే కనీస భద్రత కల్పించకుండా భక్తుల ప్రాణాలు తీస్తారా? అంటూ ప్రశ్నించారు. టీటీడీ అధికారుల నిర్లక్ష్యంతోనే స్వామి వారి భక్తులు మరణిం చారని, దీనికి టీటీడీ ఛైర్మన్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.50 లక్షలు ఎక్స్ గ్రేసియా చెల్లించి, టీటీడీలో ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. పాలక మండలి మొత్తం ఉత్తుత్తి ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తూ సామాన్య భక్తుల కోసం కనీస భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భౌతికకాయానికి నివాళి

నవతెలంగాణ - ఇటిక్యాల

జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎర్రవల్లి మండలం బీచుపల్లి గ్రామానికి చెందిన లక్కసాని రాజశేఖర్ గౌడ్ గురువారం రాత్రి బైక్ ఆక్సిడెంట్‌లో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ భర్త జి.శ్రీధర్ రెడ్డి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నేడు ఎమ్మెల్యేల ఇళ్ల ముందు..

నిరసనలను విజయవంతం చేయండి : సీఐటీయూ



నవ తెలంగాణ - నారాయణపేట

ఆశాలకు కనీస వేతనం రు.18 వేలు ఇవ్వాలని కోరుతు రాష్ట్రవ్యాప్తంగా 119 మంది ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ఆశావర్కర్లు నిరసన తెలియజేయుచున్నారని అందులో భాగంగా నారాయణపేట జిల్లాలోని నారాయణపేట నియోజకవర్గం కేంద్రం, మక్తల్ నియోజకవర్గ కేంద్రాల్లోని ఎమ్మెల్యేల ఇళ్ల ముందు నిరసన వ్యక్తం చేసి వినతి పత్రం అందజే యనున్నామని సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు జీ. వెంకట్రామ రెడ్డి, బాల్‌రాం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆయా నియోజకవర్గ పరిధిలోని ఆశలందరూ పాల్గొననున్నారని జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డాక్టర్ శైలజ కు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లోనే ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇస్తామని జీ.ఓ విడుదల చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

సమస్యల చెంత.. వారాంతపు సంత

- ఇబ్బందుల్లో చిరువ్యాపారులు, కొనుగోలుదారులు
- కనీసం సౌకర్యాలు కరువు



నవ తెలంగాణ - ఊట్కూర్

ఊట్కూర్ మండలకేంద్రంలో వారంవారం జరిగే సంతలో అనేక సమస్యలు దర్శనమిస్తున్నాయి. నిత్యం చిరు వ్యాపారస్తులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. సంతలో కూరగాయలు, పండ్లు నిత్యావసర వస్తూవులు విక్రయిస్తున్నారు. సంతలో కనీస సౌకర్యాలైన మరుగు దొడ్లు , మూత్రశాలలు , తాగునీటి సౌకర్యం లేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నట్లు చిరువ్యా పారాలు పేర్కొం టున్నారు. మండల కేంద్రం లో ప్రతి గురువారం సంతకు చిరు వ్యాపారస్తులతో పాటు కూరగాయలు సాగుచేసి రైతు లు విచ్చే స్తుంటారు. కూరగాయలు తదితర నిత్యావసర వస్తువులు కొనుగోలు చేయడానికి వందలాదిమంది సంతకు వెళ తుంటారు చిరుగా పరిస్థితులకు సౌకర్యాలు లేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. కనీస సౌకర్యాలు కల్పిం చాలని వ్యాపారస్తులు, ప్రజలు కోరుతున్నారు. గ్రామంలో తిరిగే చిరువ్యాపారస్తులు, కూరగాయల వారి నుంచి అలాగే సంతలో పెట్టుకుని విక్రయించే చిరు వ్యాపారస్తులు కూరగాయల నుంచి కూరగాయల గంపకు ఐదు రూపాయలు, ఆటోకు రూ. 50లు , లారీకి రూ. 100లు తైబజార్ వసూలు చేస్తున్నారు . సంబంధిత అధికారులు చిరు వ్యాపారస్తులకు కూరగాయలు అమ్మకాలు చేసే వారికి కనీసం తాగునీటి సౌకర్యం కల్పించకపోవడంతో హోటళ్లను, పక్కన ఉన్న ఇంట్లో వారి దగ్గర నీళ్ల అడిగి తాగే పరిస్థితి దాపురించిందని చిరు వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కనీస సౌకర్యాలు కరువు ..

మండల కేంద్రంలో జరిగే సంతకు మక్తల్ , నారాయణపేట మండలాలతో పాటు అలాగే ఉట్కూర్ చుట్టుపక్కల గ్రామాల నుంచి చిరు వ్యాపారస్తులతో పాటు ప్రజలు కూరగాయలు తదితర నిత్యావసర వస్తువులు క్రయ విక్రయాలు చేస్తున్నారు. తాగునీటి సౌకర్యం , మరుగుదొడ్లు , మూత్రశాల సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని వ్యాపారులు, కొనుగోలుదారులు పేర్కొంటున్నారు. మరోపక్క మొగ్దుంపూర్ గ్రామానికి వెళ్లే చౌరస్తా నుంచి పంచ్ మజీద్ సమీపంలో సంత జరుగుతోంది . మజీద్ సమీపంలో విద్యుత్ దీపాలు ఉన్నా. అక్కడినుండి మొగ్దుంపూర్ చౌరస్తా సమీపం వరకు విద్యుత్ దీపాలు లేకపోవడంతో వ్యాపారస్తులు రాత్రి సమయంలో టార్చ్ లైట్‌లు సెల్ ఫోన్ లైట్ ఏర్పాటు చేసుకుని పలు ఇబ్బందుల మధ్య వ్యాపారం చేసుకుంటున్నారు. సంత నిర్వహిస్తున్నా.. కనీస సౌకర్యాలు లేకపోవడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వ్యాపారస్తులు వాపోతున్నారు. తమ సమస్యలపై ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమతమవుతున్నామని సంతకు వచ్చే చిరు వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సంతకు వివిధ గ్రామాల ప్రజలు వచ్చి వస్తూవులను కొనుగోలు చేస్తుంటారు. సంత జరిగే ప్రదేశంలో వీదిదీపాలు ఉంటే ఎంతో ఉపయోగకరంగా ఉండేదని చిరు వ్యాపారస్తులు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి సంతలో వీదిలైట్లు , తాగునీటి సౌకర్యం తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉపాధి పనులపై విజిలెన్స్ అధికారుల తనిఖీ

- చెట్లు నాటకుండానే రూ. 2.75 కోట్లు విత్ డ్రా
- 2.75 కోట్లు రికవరీ చేపిస్తాం
- వాస్తవాలు చెప్పాలి..
- నిఘా విభాగ కమిటీ చీఫ్ విజిలెన్స్ అధికారి ఎం. ఉషారాణి



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండలంలోని కన్మనూర్ గ్రామంలో నిర్వహించిన ఉపాధి హామీ పనులను విజిలెన్స్ అధికారులు గురువారం తనిఖీ చేశారు. చీఫ్ విజిలెన్స్ అధికారి ఎం ఉమారాణి మాట్లాడుతూ బాధితులు ఇచ్చిన దరఖాస్తులు ఎంక్వయిరీ చేయడానికి వచ్చామని అన్నారు. నిజాలు కనుక్కోవడానికి, ధర్మం తెలుసుకోవడానికి వచ్చినామని అన్నారు. అనంతరం రిజిస్టర్ పరిశీలించి, పని చేసే వారికి వేతనం చెల్లించాలని, పని చేసిన వారి సంతకాలు ఉండాలి, మైనర్ పేర్లు రికార్డులు తేలితే శాఖకు సంబంధించిన అధికారులపై వేటు వేయడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామాలలో సమస్యలు పరిష్కారం కాకపోతేఎంపీడీవో, ఆర్డీఓ, పంచాయతీరాజ్, కలెక్టర్ కమిషనర్లు ఉంటారని గ్రామ ప్రజలకు గ్రామ పంచాయతీ ఆవరణలో తెలిపారు. కంప్లైంట్ దారులు వరప్రసాద్ గౌడ్, రఘుపతి రెడ్డి, విజిలెన్స్ అధికారులకు మేము దరఖాస్తులు ఇస్తే చెత్త కుండీలో వేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. దర ఖాస్తుదారులు మాట్లాడుతూ కన్మనూర్ గ్రామంలో ప్రజా ప్రతినిధుల, అధికారుల అండదండలతో రూ. 2.75 కోట్లు ఉపాధి హామీ పథకం కింద చెట్లు నాటకుండా, బిల్లులు డ్రా చేయడం ఎంత వరకు సమంజసమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అట్టి డబ్బులను రికవరీ చేయాలని గ్రామ ప్రజలు కోరారు. చీఫ్ విజిలెన్స్ ఎం ఉమారాణి, వెంబడి గిఫ్ట్ డైరెక్టర్ విజిలెన్స్ అధికారి కే ఉష, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం శైలజ, అసిస్టెంట్ కే రమణ, టైపిస్ట్ కె రాజీవి, ఉపాధి హామీ విచారణ కమిటీ సభ్యులు ,ఎంపీడీవో కొండన్న, ఫీల్డ్ అసిస్టెంట్ మతిన్, గత ఎంపీడీవో కార్యాలయంలలో పనిచేసిన అధికారులు యశోదమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన పీడీఎస్‌యూ నాయకులు



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండల పరిధిలోని కొల్లంపల్లి గ్రామ హైస్కూల్లో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు గురువారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ క్రమంగా పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేకుండా విద్యార్థులకు భోజనాన్ని వడ్డించిన పట్టించుకోవడంలేదని మ.12:45 గం. అయినా భోజనాన్ని వండుతున్నారని విద్యార్థులు ఎప్పుడు భోజనం చేసి తరగతి గదులకు వెళ్లాలని ప్రశ్నించారు. భోజనం ఆలస్యమైన విషయాన్ని వంట కార్మికులను ప్రశ్నించగా నీటి సమస్య, మధ్యాహ్న భోజన బిల్లులు రాలేనందున ఇబ్బందులకు గురవుతున్నామని వంట కార్మికులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఒక పక్క ప్రభుత్వం ప్రతి స్కూల్లో వాటర్ లైన్ ఉందని చెప్పుకొస్తూ ఉన్నదని, వంట కార్మికుల బిల్లులను కూడా క్లియర్ చేశామని చెప్పుకోస్తూ ఉన్నదని, కార్మికులు బిల్లు రావట్లేదు అని చెప్పేసి బాధపడే పరిస్థితి వస్తుందని అన్నారు. ఇది ప్రభుత్వలోపమా లేక వర్కర్స్ లోపమా అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ధర్నా, రాస్తారోకోలు నిర్వహిస్తామని, అలాగే డీఈ ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు విక్టర్ పాల్, పార్వతి, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

- తహసీల్దార్ చింతా రవి



నవ తెలంగాణ - ఊట్కూర్

నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలని తహసీల్దార్ చింతా రవి అన్నారు. గురువారం మండలంలోని అమీన్‌పూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేశారు. పాఠశాల గదులను పరిసరాలను వంట గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పాఠశాలలోని వంటగదిలో కూరగాయలను వంట సమగ్రిని శుభ్రంగా ఉంచుకోవాలని వంట నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్య బోధనాలు అందించాలని ఉపాధ్యా యులకు సూచించారు. అంతకుముందు మధ్యాహ్న భోజనంకు సంబంధించిన బియ్యాన్ని పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం మెనూ ప్రకారం అందుతుందా లేదా అనే అంశాలపై అడిగి తెలుసుకున్నారు. చదువులు ఎలా సాగుతున్నాయి.. తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పాఠశాల ఉపాధ్యాయబృందం గ్రామ నాయకులు శేఖర్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకు టాలెంట్ టెస్టులు

- తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి



నవ తెలంగాణ - ఊట్కూర్

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి టాలెంట్ టెస్ట్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయని తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం వివేక్ నంద నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు కృష్ణ ఆధ్వర్యంలో 5వ, 7వ , 9వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి మండలంలోని చిన్నపొర్ల సెంటర్‌ను సందర్శించి మాట్లాడుతూ వినూత్నంగా విద్యార్థుల టాలెంట్ ప్రోత్సహించేటందుకు ఇలాంటి టెస్ట్‌లు ఎంతగానో తోడ్పడతాయన్నారు. ఏఎంఓ. విద్యా సాగర్ ఊట్కూర్ లోని సీపీఎస్ సెంటర్ ను సందర్శించి చిన్నతనం నుండే పోటీ తత్వాన్ని ఏ విధంగా ఎదుర్కో వాలో నేర్పించడానికి ఇలాంటి టాలెంట్ టెస్టులు ఎంతగానో తోడ్పడతాయన్నారు. మండలంలోని పెద్ద జట్రం గ్రామంలో నిర్వహించిన సెంటర్‌ను తపస్ జిల్లా కార్యదర్శి నరసింహ సందర్శించి వివేకనంద నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరిం చుకొని ఇలాంటి టాలెంట్ టెస్ట్ లు నిర్వహించడం వల్ల విద్యార్థులలో టాలెంట్ తో పాటు, జాతీయ భావాలు పెంపందుతాయని పేర్కొన్నారు. పులి మామిడి గ్రామ సెంటర్ ను తపస్ జిల్లా కోశాధికారి కిషోర్ పగిడి మారి గ్రామ సెంటర్ ను పృథ్వీరాజ్ సందర్శించారు. టాలెంట్ టెస్ట్‌లో 5వ తరగతి విద్యార్థులు 69 మంది, 7వ తరగతి విద్యార్థులు 45 మంది, 9వ తరగతి విద్యార్థులు 33 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మం డల గౌరవ అధ్యక్షులు రామచంద్రయ్య , మండల కార్య దర్శి గోపాల్, జిల్లా కార్యదర్శి శేషప్ప, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు కుసుమ , మాధవి, గౌరమ్మ, సురేష్ కుమార్ , నర్సింగప్ప, మాణిక్ ప్రభు,తిరుపతి నాయక్, బస్వేష్ , కిరణ్, వెంకట్ రెడ్డి, ప్రవీణ్, రమేష్, శ్రీనివాస్, రాములు, వసుంధర, శిరీష తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణదారుల పట్టాలను రద్దు చేయాలి

- జ్యోతిరావు పూలే బీసీ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్

నవతెలంగాణ - క్రిష్ణా

బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమంగా అసైన్మెంట్ పేరుతో భూ పట్టాలు పొందిన వారిని వెంటనే తొలగించాలని జ్యోతిరావు పూలే బీసీ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నారాయణపేట జిల్లా కృష్ణా మండలం ముడుమల్ దొడ్డి గ్రామ శివారులో సర్వేనెంబర్ 68 లో 36 ఎకరాల 34 గుంటల ప్రభుత్వ భూమిని అక్రమంగా మక్తల్ పట్టణ ప్రాంతానికి చెందిన కొంతమంది గత 2014లో బీఆర్ఎస్ నాయకులు గత ఏడేళ్ల క్రితం అక్రమంగా భూములను అసైన్మెంట్ పేరుతో రికార్డులలో తమ పేరును నమోదు చేసుకున్నారని, వాస్తవానికి గత 50 ఏళ్లుగా ఆ గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ పేద ఓసి ప్రజలు ఆ భూములను సాగు చేసుకుంటూ బతుకుతున్నారని పేర్కొన్నారు. వాస్తవ సాగుదారులతో సంబంధం లేకుండా నాటి అధికారులు అక్రమంగా గత ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వానికి తలొగ్గి అక్రమ పట్టాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ప్రజలతో కలిసి జ్యోతిరావు పూలే బీసీ సంఘం గత సంవత్సర కాలంగా వివిధ పద్ధతుల్లో ఉద్యమిస్తూనే చట్టపరమైన చర్యలకు పూనుకొని ప్రభుత్వం పై ఒత్తిడీ తీసుకొస్తుందని, ఈ ఒత్తిడీ కారణంగా భూమి ఎలా సంక్రమించిందనే విషయంపై సమగ్ర వివరణ కోరుతూ గత నెల 28వ తేదీన అక్రమ కబ్జాదారులైన 15 మంది కి రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారని, నోటీసులు జారీ చేసిన మూడు రోజుల్లో వివరణ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఈనాటికి కూడా వివరణ ఇవ్వడం లేదని,

రెవెన్యూ అధికారులు భూ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమంగా పొందిన భూపట్టాలని రద్దుచేసి, వాస్తవ సాగుదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. రెవెన్యూ అధికారులు అలసత్వం వీడి చర్యలు తీసుకొని పక్షంలో జ్యోతిబాపూలే బీసీ సంఘం నుంచి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ప్రజలతో కలిసి చేస్తామని హెచ్చరించారు.

ప్రజలకు అన్యాయం చేస్తూ మోసం చేస్తే జ్యోతిబాపూలే బీసీ సంఘం చూస్తూ ఊరుకోమని ,తప్పనిసరిగా ప్రజల పక్షాన నిలబడి ఉద్యమిస్తామని హెచ్చరించారు. రెవెన్యూ అధికారులు చర్యలకు పూనుకోకపోతే క్రిష్ణ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రావణ్ కుమార్ , కృష్ణ మండల అధ్యక్షులు రాయిచూర్ రాజూ, గుడిసే అంజప్ప గుడెబల్లూరు గ్రామ అధ్యక్షులు గొల్లపూడి దేవప్ప, గుడ్లూరు తాయప్పలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
శుక్రవారం జనవరి 10, 2025 www.navatelangana.com

రైతు భరోసా రూ.15 వేలు చెల్లించాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్రంలో రైతు భరోసా నిధులు రూ.15 వేలు రైతుల ఖాతాలలో జమ చేయాల్సిందేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో భాగంగా ఎకరాకు రూ. 7500ల చొప్పున ఖరీఫ్, రబీ రెండు సీజన్లకు కలిపి రూ.15ల నిధులను రైతు భరోసా పేరుతో రైతుల ఖాతాలలో జమ చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని మరిచి క్యాబినెట్ భేటీలో ఎకరాకు రూ.6000 చొప్పున రెండు సీజన్లకు కలిపి కేవలం రూ.12వేలు మాత్రమే రైతుల ఖాతాలో జమ చేస్తామని చెప్పడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. రైతు భరోసా నిధులను ఎకరాకు రూ. 7500లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తేనే రైతాంగం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిందని, ఈ రోజు ఎన్నికల తంతు ముగిసిందని రైతన్నలను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. రైతుభరోసా నిధులపై ఇంకా కాలయాపన చేయకుండా ఇచ్చిన హామీ ప్రకారం.. రెండు సీజన్లకు కలిపి రూ.30 వేలు రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు విషయంలో ప్రజాగ్రహం పెరిగిందని, హామీల అమలుకు కృషి చేయాల్సింది పోయి రైతన్నలను మోసం చేసే ఇటువంటి విధానాలను మానుకోవాలని హెచ్చరించారు. అలంపూర్‌లో ఆర్డీఎస్‌కు రావలసినటువంటి నీటి విషయంలో అధికార ప్రతి పక్షాలు మాటల గారడీ ఆపి వేగంగా రైతులకు సాగునీరు అందించడంలో చొరవ చూపాలని డిమాండ్ చేశారు. మేధావులు , నీటి పారుదల రంగ నిపుణులు , పత్రికలు ఆర్డీఎస్‌కు పొంచి ఉన్న ప్రమాదాన్ని ముందే హెచ్చరించిన ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. రాజకీయాలు మానుకొని ఆర్డీఎస్‌కు రావలసిన నీటిని విడుదల చేసే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీ.వీ నరసింహ , ఉప్పేర్ నరసింహ, శేషన్న తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం కే.టీదొడ్డి మండలంలోని పాగుంట గ్రామనికి చెందిన బేబీ రూపకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.50లక్షలు ఎల్ ఓ సీ లెటర్‌ను గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కుటుంబసభ్యులకు అందజేశారు. అలాగే అదే గ్రామనికి చెందిన ఆనంద్ కుమార్ శెట్టికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.75 వేల ఎల్ఓసీ లెటర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జి వేణుగోపాల, యవ నాయకులు నవీన్ రెడ్డి, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మాజీ వార్డుమెంబర్



నవతెలంగాణ - ధరూర్

కేటీదొడ్డి మండలంలోని పాగుంట గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ మహేష్‌గౌడు స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో యువ నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి నాయకత్వంలో శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తామని అన్నారు.

ఎమ్మార్సీలో హెచ్ఎంల సమావేశం



నవతెలంగాణ - ధరూర్

మండలకేంద్రంలోని మండల వనరుల కార్యాలయంలో గురువారం మండల విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు అధ్యక్షతన మండల ప్రధానో పాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ మండలంలోని ప్రతి పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థుల ఐడీని విధిగా నమోదు చేయాలన్నారు. యూడైజ్ పోర్టల్ లోకి వెళ్లి ప్రతి పిల్లవానికి ఐడి వచ్చే విధంగా చూడాలన్నారు. మధ్యాహ్న భోజనం పథకంలో నాణ్యత పాటించడంలో ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు రిపోర్ట్స్ పెండింగ్‌లో లేకుండా చూసు కోవాలని, విద్యార్థినీ, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సహ ఉపాధ్యా యులకు తగు సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ప్రతాప రెడ్డి,విజయ్ శివకుమార్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, ఎం ఐ ఎస్ , సీసీఓలు పాల్గొన్నారు.

యువక మండలి..
నూతన అధ్యక్షుడిగా శ్రీకాంత్ రెడ్డి



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో గురువారం స్థానిక యువక మండలి ఆవరణలో ఏర్పాటుచేసిన నూతన యువక మండలి కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకమండలి అధ్యక్షులుగా ఎస్.శ్రీకాంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి మాట్లాడుతూ తనపై పూర్తి నమ్మకంతో యువకుమండలి అధ్యక్ష పదవి బాధ్యతను అప్పగించినందున గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. మాజీ యువక మండలి అధ్యక్షులు పి.రవి కిరణ్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన" యువక మండలి అధ్యక్ష పదవి బాధ్యతలను పూర్తి బాధ్యతతో నిర్వహించానని , తనవంతు బాధ్యతలో నిర్వహించే సమయంలో ఎవరినైనా బాధ కలిగించి ఉంటే క్షమించాలని కోరారు.నూతనంగా ఏర్పడినే యువకుమండలి కమిటీకి మాజీ యువక మండలి అధ్యక్షులు, అఖిలపక్ష నాయకులు, శాలువాలతో పూలమాలలు వేసి సత్కరించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ యువకుమండలి అధ్యక్షులు, కమిటీ ముఖ్య సలహాదారులు, అఖిలపక్ష నాయకులు, యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియంలో..
సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఇండోర్ స్టేడియం కు సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఇండోర్ స్టేడియంలో వాటర్‌కు సంబంధించిన విషయం అదేవిధంగా చిన్న చిన్న రిపేర్లు, గ్రౌండ్ ఎగుడుదిగుడుగా ఉన్నది, పరిశుభ్రతకు సంబం ధించిన అంశం వాకర్స్‌కి తాగడానికి నీరు , గ్రౌండ్ లో నీరు బయటకు పోవడానికి డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఓపెన్ టాయిలెట్స్ ఏర్పాటు చేయడం వివిధ సమస్యలను ఇండోర్ స్టేడియం వాకర్ అసోసియేషన్ తరపున ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

బాల కార్మికులను .. బావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలి

• కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా బాల కార్మికులు భిక్షాటన చేస్తున్న వీధి బాలలను గుర్తించి వారికి ఆశ్రమం కల్పించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించడం జరుగుతు ందన్నారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందన్నారు. బాలల హక్కులను హరించడం నేరమని,14 ఏళ్ల లోపు చిన్నారులు బడుల్లో ఉండాలే తప్పా పనిలో ఉండకూడదని అన్నారు. 14 సంవత్సరాలలోపు మైనర్ పిల్లలను పనిలో పెట్టుకునే యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్‌లో పట్టుబడిన బాల కార్మికులను వారు తిరిగి చదువుకునేందుకు వసతి గృహాల్లో, పాఠశాలల్లో చేర్పించడం జరుగుతుందన్నారు. బాల కార్మికులతో పాటు భిక్షాటన, చెత్త సేకరించుకునే బాలలు, వీధి బాలలు కూడా ఆపరేషన్ ముస్కాన్‌లో గుర్తించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ టీంలు చురుకుగా పని చేస్తున్నాయని, ఇప్పటి వరకు 18 మంది బాల కార్మికులను రక్షించడం జరిగిందన్నారు. జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయముతో పని చేయాలన్నారు. ఇటుక బట్టీల్లో, భవన నిర్మాణాల్లో పని చేసే పిల్లలను గుర్తించి కాపాడాలని డీసీపీఓలను ఆదేశించారు. ఇలాంటి బాలలు ఎక్కువగా రైల్వేస్టేషన్ లు, బస్ స్టేషన్లలో ఉంటారని, టీంలు ఈ ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంను సంబంధిత శాఖల అధికారులు సమిష్టిగా పనిచేసి విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో అక్షరాస్యత శాతం పెంపొందించేందుకు డ్రాపౌట్ విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా డ్రాపౌట్‌లు గట్టు, కేటీదొడ్డి , అయిజ, రాజోలి మండలాలలో ఎక్కువగా ఉన్నందున ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో పాఠశాలకు రాని 181 మంది డ్రాపౌట్‌లను గుర్తించడం జరిగిందని, వీరిని తిరిగి పాఠశాలల్లో చేర్పించాలన్నారు. జిల్లాలో రిస్క్ చేసి పునరావాసం కల్పించిన వివరాలను ప్రతివారం పత్రిక ముఖంగా తెలియజేయాలని సూచించారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జిల్లా న్యూట్రీషియన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మానవ వనరులు ఆరోగ్యంగా ఉంటే దేశాభివృద్ధి జరుగుతుందని, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు చురుకుగా పని చేయాలన్నారు. ఎప్పటికప్పుడు వారికి వ్యాక్సినేషన్ చేపట్టాలని సూచించారు. గర్భిణులు రక్తహీనత బారిన పడకుండా పోస్టిక విలువలున్న బాలామృతం , కోడిగుడ్లను అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలలోనే పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ అవసరమైన టీకాలు, చికిత్సలు అందించడం ద్వారా పిల్లలు కీలకమైన దశలో వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,జిల్లా శిశు సంక్షేమ అధికారిణి సునంద, వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, హార్టికల్చర్ అధికారి అక్బర్, సీపీఓ లక్ష్మణ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, అదనపు పీడీ నర్సింలు, డీఎస్పీ మొగళ్లయ్య, ఏఆర్ డీఎస్ పీ నరేందర్ రావు, చైల్డ్ వెల్ ఫేర్ చైర్ పర్సన్ సహదేవుడు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్, డీసీపీఓ నరసింహులు, సీడీపీఓలు, ఎస్.జీ.ఓలు , చైల్డ్ లైన్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

• కలెక్టర్ బీ.ఎం సంతోష్,
ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొనాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. గురువారం స్థానిక ఇండోర్ స్టేడియం గ్రౌండ్లో పాఠశాల విద్యార్థులకు సైన్స్ అండ్ టెక్నాలజీపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో నిర్వహించిన కలాం స్ఫూర్తి యాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాంతో పాటు ఇస్రో శాస్త్రవేత్తలు స్వయంగా తను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగడం జరిగిందన్నారు. నేటి సమాజంలో విద్యార్థులు వైజ్ఞానికత,నూతన ఆవిష్కరణలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని కలాం కన్న కలలను సహకారం చేసి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. ఫ్లో బస్సు ద్వారా రోబోటిక్స్ 3డి ప్రింటింగ్ ఏఆర్, వీఆర్, ఎంఎల్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు.ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ మొబైల్ వినియోగించడం జరుగుతుందని, రాబోవు రోజులలో అన్ని పనులను రోబోటిక్ ద్వారా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ యాత్ర ద్వారా ఆధునిక సాంకేతికతను నేరుగా పాఠశాల విద్యార్థుల వద్దకు తీసుకువెళ్లి వారికి ప్రేరణ కల్పించడం హర్షణీయం అన్నారు. విద్యార్థులు సాంకేతికత పట్ల అవగాహన పెంపొందించుకొని కలాం స్ఫూర్తితో ముందుకు సాగాలని, సైంటిస్టులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సంద ర్భంగా ఫ్లో బస్సులో ఏర్పాటు చేసిన టెక్నాలజీని శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ వీక్షించారు. విద్యార్థులకు ఈ సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతుందని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఈ యాత్ర విజయవంతంగా నిర్వహి ంచి విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలాం స్ఫూర్తి యాత్ర నిర్వాహకులకు సూచించారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లా డుతూ అబ్దుల్ కలాం కళలను సహకారం చేసేందుకు ఆధునిక సాంకేతికత పరిజ్ఞానాన్ని పాఠశాల విద్యార్థులకు ప్రేరణ కల్పించాలనే ఉద్దేశంతో కలాం స్ఫూర్తి యాత్ర నిర్వహించడం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. నేటి సమాజం సాంకేతికంగా ఎంతగానో అభివృద్ధి చెందిందని, నేడు దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని, దేశాభివృద్ధికి సాంకేతికత ఎంతో అవసరమని, సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించుకొని దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. కలాం స్ఫూర్తి యాత్రలో భాగంగా బస్సులో ఏర్పాటు చేసిన 16 అంశాలతో కూడిన సాంకేతిక పరిజ్ఞానాన్ని తిలకించే విద్యార్థులు అవగాహన కల్పించుకోవాలన్నారు. వందమంది చేసే పనిని ఒక కంప్యూటర్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని, రాబోవు రోజులలో సాంకేతికంగా ఇంకా ఎంతో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సంద ర్భంగా నిర్వాహకులచే ముఖ్య అతిథులకు ఘనంగా మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి జితేందర్, ఉపాధ్యాయులు స్థానిక ప్రజా ప్రతినిధులు, కలాం స్ఫూర్తి యాత్ర సీఈఓ మధులాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థులు ఉన్న శిఖరాలను అధిరోహించాలి

• వార్షికోత్సవ వేడుకల్లో
ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి హాజంగ్యయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి మాట్లా డుతూ గతంలో ఆడపిల్లలు చదువుకోవాలని ఉన్న ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు ఎమ్మెల్యే గ్రామీణ ప్రాంతంలోని ఆడపిల్లలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా గద్వాలలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. అమ్మాయిలు చదువుకోవడం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. పురుషులతో సమా నంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. కళాశాలలో గత సంవత్సర వార్షిక ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధిం చిన పేద విద్యార్థులకు ఎంసెట్, డైట్‌సెట్ మెటీరియల్ అందజేశారు. గత మూడు రోజులుగా వివిధ రకాల ఆటల పోటీలు ఆడి గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఆడపిల్లలు తమ విలువ ఏమిటో తెలుసుకొని, సమయాన్ని వృధా చేయకుండా శ్రద్ధగా చదువుకొని త్వరలో జరగబోయే పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు, గ్రామానికి, గద్వాల ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఆడి పాడారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ఇంటర్ విద్య అధికారి ఎం. హృద యం రాజు , ప్రిన్సిపాల్ కృష్ణ, ప్రభు త్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ జీ.వీరన్న, జీజేఎల్ఏ జిల్లా అధ్యక్షులు బీ. దేవేందర్ రెడ్డి , మహిళా నాయకురాలు రాధమ్మ , మధుమతి, కళాశాల బోధన , బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యతోనే ఉజ్వల భవిష్యత్

• జిల్లా జడ్జీ గంట కవితాదేవి



నవతెలంగాణ - గట్టు

విద్యతోనే ఉజ్వల భవిష్యత్ అని జిల్లా జడ్జీ కవితా దేవి అన్నారు. గురువారం గట్టు మండలంలోని మాచర్ల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ రత్నసింహారెడ్డి వారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుకోవాలని కోరిక ఉంటే ఏదైనా సాధించవచ్చునని అన్నారు. పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు ఎంతో శ్రమించి వారి బాధలు మనకు తెలియకుండా పెంచి చదువులకు కావాల్సి నవన్నీ సమకూరుస్తున్నారన్నారు. విద్యార్థులు మంచిగా చదివి ఉన్నతస్థాయికి ఎదిగితేనే తల్లిదండ్రులు సంతోషిస్తారని అన్నారు. మార్చి 21వ తేదీ నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికీ కేవలం 60 రోజుల్లో పరీక్ష సమయం ఉందని, ఒక్కొక్క సబ్జెక్టుకి పది రోజులు కేటా యించి చదవాలన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివితే మంచి మార్కులు సాధి స్తారని సూచించారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో పోటీతత్వం తక్కువగా ఉంటుందని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆధ్వర్యం లో జడ్జీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నల్లారెడ్డి , ఎంపీడీవో చెన్నయ్య , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు , ఉపాధ్యాయులు రఘుకుమార్ , దేవప్ప, నవీన్‌కుమార్ , పీడీ నిర్మల దేవి , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాచర్లలో పోలీస్ పికెటింగ్



నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలో బుధవారం సాయంత్రం జరిగిన ఘర్షణలో ఒకరు మృతి చెందిన విషయం విధితమే.ఇందులో భాగంగా గురువారం గ్రామంలో పోలీస్ పికెటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కేటీ మల్లేష్ మాట్లాడుతూ హత్యకు పాల్పడిన మస్తాన్, ముజ్జిప్పులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మాచర్ల గ్రామానికి చెందిన అల్లావుద్దీన్ ఇం టి ముందర నూతనంగా సీసీరోడ్డు నిర్మించిన దానిపై నీరు పోస్తుండగా అల్లా వుద్దీన్, మస్తాన్ల మధ్య మాటల యుద్ధం జరిగింది.ఈ గొడవ అయిన విష యం అల్లావుద్దీన్ బామ్మర్దులకి ఫోన్ చేసి తెలిపినట్లు తెలిపారు. రైచూర్ నుంచి వారి బామ్మర్దులతో పాటు ఇంకొందరు గ్రామానికి చేరుకొని మస్తాన్ షాప్ దగ్గరికి వెళ్లి మాట మాట పెరిగి వారి వెంట వచ్చిన సికిందర్‌ను మస్తాన్ కుమారుడు కత్తితో చాతి దగ్గర పొడవడంతో సికిందర్ మృతి చెందాడని తెలిపారు. మృతుడి అన్న ఆశ్యామ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో మస్తాన్ ఇల్లు, షాప్ దగ్గర పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు

కలెక్టర్‌కు వినతి



నవ తెలంగాణ - నారాయణ పేట

రైతు రుణ మాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని గురువారం భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు గురువారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బీకేఎస్ జిల్లా కార్యదర్శి అనంత రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక కారణాలు ఇతర సమస్యలతో జిల్లాల్లో చాలామంది రైతుల రుణాలు మాఫీ కాలేదని , పలు సమస్యలను పరిష్కరించి రైతు రుణా లను మాఫీ చేయాలని కోరారు. రైతులకు సంబంధించి తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో రైతులు, బీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

6

ఉమ్మడి మహబూబ్‌నగర్

శుక్రవారం | జనవరి 10, 2025 | www.navatelangana.com

టీఎస్ యూటీఎఫ్ 2025 డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండలంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో, ఎంపీడీవోలో, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను అందజేశారు. కార్యాలయంలో భవనంలోకి మార్చిన సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ పెద్దకొత్తపల్లి మండల నాయకులు, మండల తహసీల్దార్ జె.కె.మోహన్‌కు, ఎంపీడీవో నాగేంద్రంకు శ్రీనివాస్‌లకు నూతన డైరీ, క్యాలెండర్లను అందజేచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆర్.కృష్ణ, జిల్లా కార్యదర్శి మహేష్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి డి.మల్లయ్య, కోశాధికారి లక్ష్మీపతి, గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత



నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి చైతన్య విద్యాలయం పాఠశాలలో గురువారం విద్యార్థులకు జిల్లాస్థాయి ఇంగ్లీష్ కన్వర్జేషన్ పోటీలను నిర్వహించారు. ఈ కాంపిటీషన్‌లో కోడేరు మండల కేంద్రానికి చెందిన గ్లోబల్ అక్షరాభ్యాస్ స్కూల్ విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా అడ్వకేట్ కోయ్యల శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంగ్లీష్ కన్వర్జేషన్ పోటీలో బహుమతులు గెలుచుకోవడం పట్ల వారు విద్యార్థులను అభినందించారు. జిల్లా స్థాయిలో ఇంగ్లీష్ కన్వర్జేషన్ పట్ల అభివృద్ధిని కలిగి ఉండడం ఎంతో హర్షించదగ్గ విషయమని వారు మాట్లాడారు.

కొత్తగా వచ్చిన న్యూ ఆర్ కోడ్ ప్రజాభిప్రాయ సేకరణ

- ఎస్సై సతీష్ కుమార్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

నేటి నుంచి అమలు కాబోతున్న న్యూ ఆర్ కోడ్ పోస్టర్‌ను రాష్ట్ర డీజీపీ విడుదల చేయడం జరిగిందని,అట్టి పోస్టర్లను రాష్ట్రంలోని అన్ని ఎస్పీ, డీఎస్పీ, సీఐ, ఎస్సై కార్యాలయాలలో దీని ప్రతులను అందించడం జరిగిందని, వీటిపై ప్రజలు పోలీస్ సేవపై అభిప్రాయాలను తెలియజేయాలని ఎస్సై సతీష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

బాధితులకు బీరం పరామర్శ



నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పాము కరిచిన జవాయిపల్లి గ్రామానికి చెందిన నీ రెడీ నారమ్మ భర్త నరసింహ మహిళలకు అధైర్య పడవద్దు అని మేమున్నామని ధైర్యం చెప్పారు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గురువారం వీరితోపాటు అగ్ని ప్రమాదానికి గురైన వడ్డేమాన్ చిలుకమ్మ భర్త పెద్ద బక్కన్న గోకులాపురం పెంట్లవెల్లి మండల్ గ్రామానికి చెందిన మహిళను సంగినేనిపల్లి గ్రామానికి చెందిన తాళశేఖర్ బైక్ పై నుంచి కళ్ళు తిరిగి పడిపో గాయమైన వ్యక్తిని పరామర్శించారు ఈ సందర్భంగా డాక్టర్లతో వీరికి త్వరగా ట్రీట్మెంట్ చేసి నాణ్యమైన వైద్యం అందించాలని డాక్టర్లకు తెలిపారు. పట్టణంలోని వ్యాపారవేత్త ఆళ్లగడ్డ ప్రభాకర్ తండ్రిగారైన చిమ్మయ్య శెట్టి మరణించడంతో వారి కుటుంబీకులను మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అధైర్య పడవద్దని పరామర్శించారు వీరి వెంట కౌన్సిలర్లు మాజీ సర్పంచులు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు

మొదటి సెమిస్టర్ ఫలితాలను విడుదల



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని పరిధిలోని పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థుల మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ పి.రాములు తమ అధ్యాపక బృందంతో కలిసి గురువారం పాలమూరు యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జి.ఎన్.శ్రీనివాస్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.చెన్నప్ప, ఓఎస్‌డీ మధుసూధన్ రెడ్డి, ఎగ్జామినేషన్ కంట్రోలర్ డా.కె. రాజ్‌కుమార్, అడిషనల్ కంట్రోలర్ శాంతి ప్రియ, విజయలక్ష్మిలు విడుదల చేశారు. అనంతరం సాయంత్రం కళాశాలలో కూడా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కంట్రోలర్ ఎగ్జామినేషన్ డాక్టర్ పి.రాములు మాట్లాడుతూ విద్యార్థులందరూ రెండవ సెమిస్టర్ కు అర్హత సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు తమ ఫలితాలను కళాశాల వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అడిషనల్ కంట్రోలర్ శివ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మజ, లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాస్, అధ్యాపక బృందం డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మ, డాక్టర్ రాధాకుమారి, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, వెంకటేష్, రవికుమార్, రమేష్, మనోజ్ కుమార్, ప్రకాష్, యాదగిరి, సీనియర్ అసి స్టెంట్ కవిత, అధ్యాపకేతర బృందం అక్బర్, కుర్మయ్య, బాలస్వామి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పాలెం వెంకన్న దేవాలయంలో..

వైకుంఠ ఏకాదశి వేడుకలు

- ఉత్తర ద్వారా దర్శనం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలిసిన శ్రీ అలర్మేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వారం దర్శనం,పల్లకి సేవ, ధనుర్మాస ప్రత్యేక పూజలు శుక్రవారం నాడు తెల్లవారుజామున 5 గంటల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజ చార్యులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి సిహెచ్.రంగారావు తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున 5గంటలకు స్వామి వారి పల్లకి సేవ, ఆలయ చుట్టూ మాడవీధుల గుండా భక్తుల తో సామూహికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉత్తర ద్వారా ప్రవేశం భక్తులకు దర్శనం, గోదాదేవి అమ్మవారి పాశుర ధనుర్మాస ప్రత్యేక పూజలు, స్వామి అమ్మవార్లకు ప్రత్యేక నైవేద్యాల నివేదన, పాల్గొన్న భక్తులందరికీ ప్రత్యేక స్వామి వార్ల వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాల వితరణ ఉన్నట్లు తెలిపారు. తెల్లవారుజాము నుంచి వివిధ ప్రాంతాల నుంచి రాత్రి వరకు ఆలయంలో విష్ణు సహస్ర పారాయణ పఠనం, 3రోజుల పాటు ప్రత్యేకంగా అధ్యయన ఉత్సవాలు, వేదమూర్తులచే ప్రబంధ పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులందరికీ తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు ప్రత్యేకంగా ప్రసాదాల వితరణ ఏర్పాటు ఉన్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు స్వామివారిని అధిక సంఖ్యలో దర్శించుకుని కృపా కటాక్షాలు పొందాలని ఆయన కోరారు.

గణిత శాస్త్రం పట్ల భయం వీడి.. ఇష్టం పెంచుకోవాలి

- గణిత ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కందికొండ శ్రీనివాసులు



నవతెలంగాణ-వెల్దండ

విద్యార్థులు గణిత శాస్త్రం పట్ల భయాన్ని వీడి ఇష్టం పెంచుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర గణిత శాస్త్ర పోరం అధ్యక్షుడు కందికొండ శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని కోట్ర గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం గణితమేళాను పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయురాలు సరిత ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని గణిత ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కందికొండ శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండలంతో పాటు మరో రెండు మండలాల ఉన్నత పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లా డుతూ విద్యార్థులు ప్రప్రదమంగా గణితశాస్త్రం పట్ల ఉన్న భయాన్ని విడనాడాలని సూచించారు. గణితం పట్ల ఇష్టంతో చదువులు కొనసాగిస్తే వారికి గణితశాస్త్రం సులువుతుందన్నారు. పాఠశాలలలో గణితశాస్త్రం మేలాలు నిర్వహించడం వల్ల ప్రతి విద్యార్థికి గణితశాస్త్రం అంటే మక్కువ పెరుగుతుందన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో గణిత శాస్త్ర మేళా లో ఉత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రేమకుమారి, నోడల్ అధికారి రవీందర్ నాయక్, జంగయ్య, కూన శ్రీనివాసులు, రవి కిరణ్, చెన్నకేశవులు, జాంగీర్, తవ్రూర్య నాయక్, రాజేందర్ రెడ్డి, పీఎస్ ప్రధానోపాధ్యాయలు లక్ష్మణ్, రామారావు, ఎంఎఫ్‌టీ కార్యదర్శి విజయ కుమార్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



